# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 25-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:126 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం...

భారత్, బ్రిటన్ దేశాలు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్మార్టర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

### రష్యా విమానం కూలిపోయింది..

రష్యాలో ప్రయాణికుల విమానం ఒకటి కూలిపోయింది. ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ కుదరకపోవడంతో పైలట్లు చుట్టూ తిరిగి మరోమారు ప్రయత్నించే క్రమంలో విమానం కూలిపోయినట్లు సమాచారం. తొలుత ఈ విమానానికి సంబంధించి మిస్సింగ్ ప్రకటన చేసిన అధికారులు.. కాసేపటికే విమానం కూలిపోయిందని వెల్లడించారు.

### గుజరాత్‌లో నలుగురు ఆల్‌ఖైదా
## ఉగ్రవాదుల అరెస్ట్

- నకిలీ నోట్ల రాకెట్ నడుపుతూ ఆల్‌ఖైదా భావజాలాన్ని వ్యాప్తిచేస్తున్న నిందితులు
- 'ఆల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) తో సంబంధాలు
- 'ఆపరేషన్ సిందూర్'పై వ్యతిరేక సాహిత్యం స్వాధీనం






### క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య
## దీర్ఘకాల భాగస్వామ్యం

- బ్రిటన్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని మోదీ
- చారిత్రక ఒప్పందంపై సంతకాలు
- భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైందన్న మోదీ
- క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్
- ఇరుదేశాలు విజన్-2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి
- రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్ సెక్యూరిటీ, ఇతర రంగాల్లో కలిసి ముందుకు సాగాలి

బ్రిటన్ తో కీలక వాణిజ్య ఒప్పందం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్ అని అభివర్ణించారు. క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ దేశాల మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం కోరుకుంటున్నామని తెలిపారు. "ఈ ఒప్పందంతో భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరుదేశాలు విజన్-2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్ సెక్యూరిటీ, ఇతర రంగాల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించాం. 6 బ్రిటన్ వర్సిటీలు భారత్ లో క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నాయి" అని వివరించారు. ఇక, పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. "తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలకు చోటు లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచ దేశాల మధ్య శాంతి పెంపొందించే విషయంలో భారత్-బ్రిటన్ కలిసి ముందుకు సాగుతాయి

### ఆస్ట్రేలియాలో మరో
## జాత్యాహంకార ఘటన

- మెల్‌బోర్న్‌లో హిందూ ఆలయంపై విద్వేషపూరిత రాతలు
- స్వామి నారాయణ్ ఆలయంపై పిచ్చి రాతలు
- గోడలపై హిట్లర్ చిత్రాన్ని వేసి, 'గో హోమ్ బ్రౌన్' అంటూ రాతలు




### ముంబయి రైలు పేలుళ్ల తీర్పుపై
## సుప్రీం స్టే

- విడుదలైన వారిని మళ్లీ అరెస్టు చేయాల్సిన అవసరంలేదన్న సుప్రీం
- ఆ 12 మంది నిర్దోషులేనని ఇటీవల హైకోర్టు తీర్పు
- తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మహారాష్ట్ర ప్రభుత్వం




### కర్ణాటకలోనూ
## కులగణన


- సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు 15 రోజులపాటు సర్వే
- సర్వేలో పాల్గొననున్న 1.65 లక్షల మంది ఎన్యుమరేటర్లు
- రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించనున్న సర్వే నివేదిక




### ఢిల్లీ హైకోర్టులో కొత్త న్యాయమూర్తుల
## ప్రమాణ స్వీకారం


- ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ న్యాయమూర్తులు వినోద్ కుమార్, షైల్ జైన్, మధు జైన్ లతో ప్రమాణ స్వీకారం
- హైకోర్టుకు పదోన్నతి పొందిన ముగ్గురు న్యాయ అధికారులు హిందీలో ప్రమాణం చేశారు

న్యూఢిల్లీ: గురువారం ముగ్గురు కొత్త న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేయడంతో ఢిల్లీ హైకోర్టు సంఖ్య 43కి చేరుకుంది. ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ న్యాయమూర్తులు వినోద్ కుమార్, షైల్ జైన్, మధు జైన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు. హైకోర్టు ప్రాంగణంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. హైకోర్టుకు పదోన్నతి పొందిన ముగ్గురు న్యాయ అధికారులు హిందీలో ప్రమాణం చేశారు.



### ముస్లిం మతాధికారులతో
## ఆర్ఎస్ఎస్ చీఫ్ భేటీ

న్యూఢిల్లీ: హిందూ-ముస్లిం సమస్యల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఒక ప్రధాన చొరవలో భాగంగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ డాక్టర్ మోహన్ భగవత్ గురువారం న్యూఢిల్లీలోని హర్యానా భగన్‌లో 50 మందికి పైగా ముస్లిం మత పెద్దలు, పండితులను కలవనున్నారు. మతపరమైన, సాంస్కృతిక ప్రాతిపదికన సమాజాన్ని విభజించి, ధ్రువణతను సృష్టిస్తున్నందుకు ఆర్ఎస్ఎస్‌పై ప్రతిపక్షాలు, పౌర సమాజం నుండి నిరంతర దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది.



### పాకిస్థాన్
## కవ్వింపు చర్యలు

- 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్
- సరిహద్దుగుండా ఆయుధాలు, మత్తు పదార్థాలు దేశంలోకి పంపించేందుకు పాక్ కుట్ర
- బుధవారం రాత్రి 5 డ్రోన్లను కూల్చివేసిన భారత్
- గురువారం తెల్లవారుజామున మరో డ్రోన్ కూల్చివేత





### అనిల్ అంబానీ సంస్థలపై
## ఈడీ దాడులు

ముంబై: అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు, యస్ బ్యాంక్‌పై జరిగిన రూ. 3,000 కోట్ల బ్యాంకు రుణ మోసం ఆరోపణలతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించిందని అధికారిక వర్గాలు తెలిపాయి.ముంబై, ఢిల్లీలోని 50 కంపెనీలకు చెందిన 35 కి పైగా ప్రాంగణాల్లో, దాదాపు 25 మంది వ్యక్తులపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సోదాలు నిర్వహిస్తున్నారు.




### బంగాళాఖాతంలో
## అల్పపీడనం




- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం
- రాగల 24 గంటల్లో మరింత బలపడుతుందన్న ఐఎండీ అమరావతి విభాగం

### హిమాచల్ ప్రదేశ్‌లో కొనసాగుతున్న
## వాన విలయం

- హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలకు 77 మంది మృతి, 34 మంది గల్లంతు
- కొండచరియలు విరిగిపడి రోడ్లపై శిథిలాలు
- రెండు జాతీయ రహదారులతో పాటు మొత్తం 345 రోడ్లను మూసివేసిన వైనం



హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు 77 మంది మృతి చెందగా, 34 మంది గల్లంతయ్యారు. వర్షాల కారణంగా రెండు జాతీయ రహదారులతో పాటు మొత్తం 345 రోడ్లను మూసివేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి శిథిలాలు రోడ్లపై పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.మండి జిల్లాలో 232 రోడ్లను, కుల్లు జిల్లాలో 71 రహదారులను మూసివేసినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఈఓసీ) అధికారులు వెల్లడించారు.

### తెలంగాణ భవన్‌లో కేటీఆర్
## పుట్టినరోజు వేడుక..

- ముద్దు పెట్టేందుకు ప్రయత్నించిన యువతి
- తెలంగాణ భవన్‌లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కేటీఆర్
- తరలి వచ్చిన అభిమానులు, కార్యకర్తలు
- కేటీఆర్‌తో మాట్లాడి, సెల్ఫీ దిగిన ఓ యువతి



# డిండి మండలములో ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు





డిండి జులై 24, నిజంచెపుతాం : డిండి మండలం కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆర్ తెలంగాణా రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వడ్త్య రమేష్ నాయ క్ జన్మదినవేడుకల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యువతకు మార్గదర్శం కల్వకుంట్ల తారక రామ రావ్ అని, తెలంగాణ ఐటీ రంగానికి బ్రాండ్ అంబాసిడర్ గా యువతకు మార్గ దర్శం చేస్తూ,చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో డిండి మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాఘవ చారి, బి ఆర్ ఎస్ పార్టీ డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను. పున్నా లింగమయ్య . బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రషీద్, గుర్రం సురేష్ నేత ,మైనార్టీ నాయకులు పీర్ మొహమ్మద్, అజయ్, బాసీద్,పెద్దా తండ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్ బోలపల్లి మాజీ సర్పంచ్ భాస్కర్ ఉపసర్పంచ్ విజయ్ కాటికే బండ తండా అరుణ్ గోపాల్ వెంకట్రాం చందు శ్రీను ప్రశాంత్ బాలు తిరుపతి ఏడుకొండలు నాగేష్ బిచ్చ నాయక్ రాంబాబు నరేష్ గణేష్ సంతోష్ మరియు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని సన్మానించిన జర్నలిస్టులు



డిండి జులై 24 నిజంచెపుతాం డిండి మండలమునకు నూతనంగా విచ్చేసినటువంటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణను మండలంలోని జర్నలిస్టులు అబ్దుల్ ఖాదర్ (నిజం చెపుతాం రిపోర్టర్) మహమ్మద్ జాహంగీర్ (త్రినేత్రం రిపోర్టర్) శేఖర్ రెడ్డి (అరుణ ప్రభ రిపోర్టర్) గుమ్మకొండ సుధాకర్ (పయనించే సూర్యుడు రిపోర్టర్)ముడి లింగమయ్య (తెలంగాణ వాణి రిపోర్టర్) హుస్సేన్ (అక్షిత రిపోర్టర్) స్టేషన్ హౌస్ ఆఫీసర్ ని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# చేనేత భరోసా పథకం అమలుకు ఆలేరు చేనేత కళాకారుల ముందడుగు

ఆలేరు జూలై 24 (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న భరోసా పథకం ప్రయోజనాలను చేనేత కళాకారులకు అందించేందుకు ఆలేరు పట్టణం లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో భాగంగా శివశంకర్ సిల్క్ సొసైటీ అధ్యక్షులు చింతకింది మల్లేశం చేనేత కళాకారుల చేతుల మీదుగా జౌళి శాఖ జిల్లా అధికారి పథకానికి సంబంధించిన అప్లికేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తెలంగాణాలో అమలవుతున్న నేతన్న భరోసా పథకం ద్వారా చేనేత కళాకారులకు ఆర్థిక భద్రత కలుగుతుంది. ప్రతి ఒక్కరు ఈ పథకంలో చేరేందుకు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ చేనేత



కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు,ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్,చేనేత కర్యకర్తలు అమృతం నరసింహులు,ఎలగందుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.కారుల ముందడుగు

# గుజరాత్‌లో నలుగురు ఆల్‌ఖైదా ఉగ్రవాదుల అరెస్ట్

ఆల్‌ఖైదా ఇన్ ఇండియన్ సబ్‌కాంటినెంట్' (ఏక్యూఐఎస్) తో సంబంధాలున్న నలుగురు ఉగ్రవాదులను అరెస్టు చేసింది. నకిలీ నోట్ల రాకెట్ నడుపుతూ, ఆల్‌ఖైదా భావజాలాన్ని సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి చేస్తున్న మొహద్ ఫైక్, మొహద్ ఫర్దీన్, సైఫుల్లా ఖురేషి, జీషన్ అలీని అరెస్ట్ చేసింది. వీరిలో ఒకరిని గుజరాత్ బయట మరో రాష్ట్రంలో అరెస్టు చేసినట్టు సమాచారం. ఆటో-డిలీట్ యాప్‌లతో రహస్య కమ్యూనికేషన్ఈ ఉగ్రవాదులు తమ కమ్యూనికేషన్‌ను రహస్యంగా ఉంచేందుకు ఆటో డిలీట్ యాప్‌లను ఉపయోగించారని ఏటీఎస్ అధికారులు తెలిపారు. ఈ యాప్‌లు వారి సందేశాలను ఎటువంటి ఆధారాలు లేకుండా తొలగించేలా రూపొందించారు. సోషల్ మీడియా వేదికల ద్వారా అల్‌ఖైదా భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, యువతను జిహాదీ కార్యకలాపాల వైపు ఆకర్షించేందుకు వీరు ప్రయత్నించారు. పాకిస్థాన్ కనెక్షన్.. ఏక్యూఐఎస్ సాహిత్యం స్వాధీనంఢిల్లీకి చెందిన మొహద్ ఫైక్ పాకిస్థాన్‌కు చెందిన ఒక ఇన్‌స్టాగ్రామ్ యూజర్‌తో సంప్రదింపులు జరిపి, భారత్‌లో జిహాదీ కార్యకలాపాలను విస్తరించేందుకు కుట్ర పన్నినట్టు ఏటీఎస్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ సునీల్ జోషి వెల్లడించారు. అహ్మదాబాద్‌లోని ఫతేవాడి ప్రాంతంలో షేక్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేసినప్పుడు, ఏక్యూఐఎస్ సాహిత్యం, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సాహిత్యం మే నెలలో పాకిస్థాన్‌పై జరిగిన 'ఆపరేషన్ సిందూర్'కు వ్యతిరేకంగా జిహాద్‌ను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. అరెస్టు చేసిన నలుగురినీ విచారిస్తున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు. వీరి సోషల్ మీడియా హ్యాండిల్స్, చాట్‌లను విశ్లేషిస్తూ వారి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఛేదించే పనిలో ఉన్నారు.

# ఆస్ట్రేలియాలో మరో జాత్యాహంకార ఘటన.. ఆలయంపై పిచ్చి రాతలు

ఆస్ట్రేలియాలో మరో జాత్యాహంకార ఘటన చోటుచేసుకుంది. మెల్‌బోర్న్‌లోని బోరోనియాలో గల హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాశారు. ఆస్ట్రేలియాలో ఒక భారతీయ విద్యార్థిపై దాడి జరిగిన ఘటన మరవకముందే ఈ ఘటన ఆందోళన కలిగిస్తోంది. స్వామి నారాయణ్ ఆలయం వద్ద ఈ నెల 21న ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని వేసి, దానిపై 'గో హోమ్ బ్రౌన్' అని రాశారు. ఇదే ప్రాంతంలోని ఆసియా దేశాల వారు నడిపే హోటళ్లపై కూడా ఇలాంటి విద్వేషపూరిత రాతలే రాసినట్లు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ ఘటన తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఇలాంటి చర్యలు భక్తులను, స్వచ్ఛంద సేవకుల హృదయాలను కలచివేస్తున్నాయని హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు మకరంద్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాలు శాంతి, భక్తి, ఐక్యతకు నిలయంగా ఉంటాయని, అలాంటి వాటిని లక్ష్యంగా చేసుకొని ఇలా జాత్యాహంకార చేష్టలకు పాల్పడటం సరైనది కాదని ఆయన అన్నారు. ఈ ఘటనను విక్టోరియా ప్రీమియర్ జసింత్ అల్లన్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులకు ఆమె లేఖ రాశారు. విద్వేషంతో కూడిన జాత్యాహంకార ఘటన తమను కలిచివేసిందని అన్నారు. ఇది విధ్వంసం మాత్రమే కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన ద్వేషపూరిత చర్య అని అన్నారు. విక్టోరియాలో ఇలాంటి దాడులకు చోటు లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ ఘటనకు కారకులపై చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను ఆదేశించారు.

# ముంబయి రైలు పేలుళ్ల తీర్పుపై సుప్రీం స్టే

ముంబయి ట్రైన్ పేలుళ్ల ఘటనకు సంబంధించి ఇటీవల మహారాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం 12 మంది నిందితులు నిర్దోషులేనని తీర్పు వెలువరిస్తూ ఇతర కేసులు ఏవీ లేకుంటే వారిని వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. దీంతో నిందితులను అధికారులు విడుదల చేశారు. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును మహారాష్ట్ర ప్రభుత్వం తాజాగా సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీంతో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. అయితే, ఇప్పటికే విడుదల చేసిన నిందితులను మళ్లీ అరెస్టు చేయాల్సిన అవసరంలేదని స్పష్టం చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వ అప్పీల్ పై స్పందన తెలియజేయాలని 11 మంది నిందితులకు నోటీసులు జారీ చేసింది. 2006 లో ముంబయిలోని సబర్బన్ రైళ్లలో వరుస పేలుళ్లు సంభవించాయి. మొత్తం 189 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 800 మంది గాయపడ్డారు. ఈ కేసుకు సంబంధించి అధికారులు 12 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. సుదీర్ఘ విచారణ తర్వాత ఆ 12 మందిని దోషులుగా నిర్ధారిస్తూ ట్రయల్ కోర్టు వారిని జైలుకు పంపించింది. బాంబులు అమర్చినట్లు తేలిన ఐదుగురికి మరణశిక్ష, మిగతా ఏడుగురికి జీవిత ఖైదు విధించింది. దీనిపై నిందితులు హైకోర్టులో అప్పీలు చేయగా.. ఇటీవల వారందరినీ హైకోర్టు నిర్దోషులుగా తేల్చి విడుదలకు ఆదేశించింది. ఈ కేసు విచారణ కొనసాగుతున్న కాలంలో నిందితుల్లో ఒకడు నాగ్ పూర్ జైలులో మరణించాడు. హైకోర్టు తీర్పుతో పదకొండు మంది నిందితులు జైలు నుంచి విడుదలయ్యారు.

# పాకిస్థాన్ కవ్వింపు చర్యలు..

పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్-పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకిస్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు ఒక కిలో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది. మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం...

ఉత్తర బంగాళాఖాతంలో ఈ ఉదయం అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని తెలిపింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ పశ్చిమ బెంగాల్, దానికి అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయని వివరించింది. కాగా, ఈ అల్పపీడనంపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అప్ డేట్ ఇచ్చింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# కర్ణాటకలోనూ కులగణన..

కర్ణాటక ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న సామాజిక-ఆర్థిక-విద్యా సర్వే (కుల గణన)కు సిద్ధమైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ బృహత్తర సర్వేను కర్ణాటక రాష్ట్ర వెనుకబాటు తరగతుల కమిషన్ నిర్వహించనుంది. అక్టోబర్ చివరి నాటికి దీని నివేదికను సమర్పించాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆదేశించారు. ఈ సర్వే నివేదిక రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించనుంది. సర్వే లక్ష్యం.. నూతన విధానం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధ్యక్షతన నిన్న జరిగిన సన్నాహక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. "కుల వివక్షను నిర్మూలించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలోని 7 కోట్ల మంది ప్రజలను కవర్ చేసే ఈ సర్వే దేశానికి ఆదర్శంగా నిలవాలి" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఈ సర్వేలో వ్యక్తుల ఆర్థిక స్థితి, భూమి యాజమాన్యం, సామాజిక గుర్తింపు వంటి సమగ్ర వివరాలను సేకరిస్తారు. 2015లో నిర్వహించిన సర్వేను వొక్కలిగ, వీరశైవ-లింగాయత్ సామాజిక వర్గాలు విమర్శించాయి. దీంతో ఆ నివేదికను పక్కన పెట్టి, ఇప్పుడు కొత్త సర్వేకు శ్రీకారం చుట్టారు. గతంలో కాంతరాజు కమిషన్ 54 ప్రశ్నలతో మాన్యువల్‌గా సర్వే నిర్వహించగా, ఈసారి మొబైల్ యాప్‌ను ఉపయోగించి మరిన్ని అంశాలను చేర్చనున్నారు. సర్వేను విజయవంతం చేయడానికి 1.65 లక్షల మంది ఎన్యుమరేటర్లు, ఉపాధ్యాయులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొంటారు.


# తెలంగాణ భవన్‌లో కేటీఆర్ పుట్టినరోజు వేడుక..

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు తెలంగాణ భవన్‌కు వచ్చిన అభిమానులు, కార్యకర్తలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఒక మహిళా అభిమాని ఆయనతో ముచ్చటించి, సెల్ఫీ దిగింది. అనంతరం ముద్దు పెట్టడానికి ప్రయత్నించగా, కేటీఆర్ సున్నితంగా వెనక్కి తగ్గి ఆమెను వారించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది.

# నిండుకుండలా వాయిల సింగారం రిజర్వాయర్

- రైతులు మత్స్యకారుల ఆనందం
- నీటిపారుదల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి
- మత్స్య సహకార మాజీ చైర్మన్ గుండ్లపల్లి లివెంకన్న ముదిరాజ్

(నిజం చెపుతాం న్యూస్ అనంతగిరి జూలై 24)సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం రిజర్వాయర్ నందు గత రాత్రి కురిసిన భారీ వర్షమునకు వాయిల సింగారం రిజర్వాయర్ నిండుకుండలా మారినది. సుమారు 5 అడుగుల నీరు చేరి మూడు అడుగుల మేర అలుగు పోయుచున్నది. ఈ రిజర్వాయర్ సామర్థ్యం 14 అడుగులు కాగా చెరువు నిండుకుండల మారడం వల్ల రైతులు ఆనంద వ్యక్తపరుస్తున్నారు. ఈ చెరువుకి సుమారు 15 గ్రామాలలో కురిసిన వర్షపు నీరు మొత్తం కూడా ఈ చెరువులోనికి ప్రవాహం పైనుండి భారీగావరదరావడం వలన చెరువు అలుగుపై ఉ



న్నటువంటి రెండు షెటర్ల ద్వారా నీటిని క్రిందకు వదలడం జరుగుతున్నది. గత ఏడాది ఇలాగే వరదలు రావడం వలన చెరువు కట్ట కోతకు గురి అయినది. దీనిని దృష్టిలో ఉంచుకొని నీటిపారుదల అధికారులు నీటిని క్రిందికి వదలటం వలన చెరువుకి ఎటువంటి ప్రమాదం రాకుండా ముందుగానే చర్యలు తీసుకున్నందుకు గ్రామ రైతులు, మత్స్యకారులు గ్రామప్రజలు ఆనందం వ్యక్తపరిచినారు.

# రష్యా విమానం కూలిపోయింది..

రష్యాలో ప్రయాణికుల విమానం ఒకటి కూలిపోయింది. ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ కుదరకపోవడంతో పైలట్లు చుట్టూ తిరిగి మరోమారు ప్రయత్నించే క్రమంలో విమానం కూలిపోయినట్లు సమాచారం. తొలుత ఈ విమానానికి సంబంధించి మిస్సింగ్ ప్రకటన చేసిన అధికారులు.. కాసేపటికే విమానం కూలిపోయిందని వెల్లడించారు. గాలింపు చర్యలు చేపట్టిన ఎమర్జెన్సీ టీమ్ ఈ విమాన శకలాలను గుర్తించిందని తెలిపారు. ఎయిర్ పోర్టుకు సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం చోటుచేసుకుందని వివరించారు. ఘటనా స్థలంలో భారీగా మంటలు ఎగిసి పడుతున్నాయని, ప్రమాద తీవ్రతను గమనిస్తే ప్రయాణికులలో ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడే అవకాశం లేదని చెప్పారు. అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. ఇందులో ఐదుగురు చిన్నారులతో పాటు మొత్తం 49 మంది ప్రయాణికులు ఉన్నారు

# 39,04,524 రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో.**

నేరేడుచర్ల, జులై 24(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీ, మండల పరిధిలోని గురువారంవివిధ గ్రామాలకు చెందిన 39 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ కార్యాలయంలో 39,0 4,524/- చెక్కులను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ విజయలక్ష్మి నరసింహారావు,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోణతం చిన్న వెంకట్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య, లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మచ్చ శీను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, మత్య



సహకార చైర్మన్ వీరయ్య కాంగ్రెస్ నాయకులు కొణతం ఆదిరెడ్డి, పేర్వాల రంగారెడ్డి, పెద్దపంగా అజయ్, ప్రవీణ్, వినోద్, మాజీ సర్పంచ్ మనోజ్ కుమార్, అజయ్, కొండల్, రాములు,రుపావత్ మంగయ్య, రామక్రిష్ణ, లబ్ధిదారులు రెవిన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ చంద్రావతి పాల్గొన్నారు.

# వాసవి క్లబ్- వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 24 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ (అన్నదానం) దాతల సహకారంతో 300 మందికి పైగా జరిగినది విజిటింగ్ ఆర్ సి పైడిమర్రి సతీష్ కోదాడ జెర్సీరామ నరేష్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు కార్యదర్శి తిపురిశెట్టి ప్రవళిక హరీష్ కోశాధికారి కొండా లీల కాళంగి చిన్న నరసింహారావు హుజూర్నగర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మట్టపల్లి వెంకటనారాయణ దోర్నాల దయాకర్ పెండాల నాని కనమర్లపూడి ఆదినారాయణ గెల్లీ పురుషోత్తం పెనుగొండ వెంకటేశ్వర్లు బూరుగు శ్రీనివాసరావు గుడిపాటి ప్రవీణ్ ఇరుకుల్ల దుర్గాప్రసాద్ బూరుగు శీను కరాలపాటి నరేందర్ వీరవల్లి



కిరణ్ చల్లా నిత్యశ్రీ చిలంచర్ల గీతా ఆనంద్ కరాలపాటి ఈశ్వరమ్మ చేపూరి పావని సోమిశెట్టి స్రవంతి మౌనిక ఆరేటి వెంకటలక్ష్మి తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల మండల పరిధిలోని గర్భిణీ స్త్రీలను బాలింతలను వైద్య పరీక్షల నిమిత్తం

**- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి 102 వాహనంలో తరలించారు.**

నేరేడుచర్ల, జులై 24(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల, జూలై 248 గర్భిణీలు, బాలింతలు 102, 108, 1962 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సలీం, సూర్యాపేట జిల్లా మేనేజర్ శివరాములు కోరారు. స్థానిక ప్రాథకమి ఆరోగ్యం కేంద్రం, మండలంలోని పరిసర గ్రామల గర్భిణీలను, బాలింతలను గురువారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించిన సందర్బంగా మాట్లాడారు. ప్రాధిమక ఆరోగ్య కేంద్రాల నుంచి 102 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చి ఉచితంగా ప్రసవాలతో పాటు వైద్య సేవలు



పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో 102 సిబ్బంది నిమ్మల విజయ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...





హుజూర్ నగర్ జులై 24 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ టౌన్, పాత బస్టాండ్ అమరవీరుల స్తూపం కేక్ కట్ చేయడం జరిగిందిస్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ అంతా సిద్ధపడాలి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదినం సందర్బంగా సూర్యాపేట జిల్లా,హుజూర్నగర్ టౌన్ అమరవీరుల స్తూపం సెంటర్లో హుజుర్ నగర్ మాజీ జెడ్పిటిసి డాక్టర్.కొప్పుల సైదిరెడ్డి మరియు హుజుర్ నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి విచ్చేసి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుజూర్నగర్ మండలం, పట్టణ ప్రజలు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల పక్షాన కల్వకుంట్ల తారకరామారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ భవిష్యత్తు, కాబోయే ముఖ్యమంత్రి కేటీఆర్ అని,బి.ఆర్.ఎస్ పార్టీకి ఆయన దిక్సుచిగా ఉన్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పఠంలో నిలిపిన ఘనత ఒక్క కేటీఆరకె సొంతం అని తెలిపారు. మరియు కేటీర్ పుట్టినరోజు సందర్భంగా మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో వారు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆ భగవంతుణ్ణి నిండు మనస్సుతో కోరుకున్నాము అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాదు పార్టీ అధికారం లేనప్పుడు పార్టీని అడ్డుపెట్టుకున్నవాళ్లే పార్టీకి నమ్మకస్తులు, కార్యకర్తలు ఈరోజు కెసిఆర్ ఇబ్బందులలో ఉంటే, పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ ఫిరాయించడం అంటే ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమే అని, నిజంగా నైతిక విలువలతో కూడిన రాజకీయం చేయాలనుకుంటే, పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం పనిచేయాలన్నారుఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ మాజీ జెడ్పిటిసి డాక్టర్.కొప్పుల సైదిరెడ్డి సీనియర్ నాయకులు కే.ఎల్.ఎన్.రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, అబ్దుల్ నబీ బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కార్మిక విభాగాల హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీ వీరబాబు, బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు సైదేశ్వర రావు, కీత జయమ్మ దనమూర్తి, షేక్ అలీ, రమ్య నాగరాజు, మాజీ ఎంపీటీసీ చీకురు రాజారావు, హుజూర్నగర్ యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్ మియా, సారెడ్డి భాస్కర్ రెడ్డి, జానీ పాషా, మరియు మట్టారెడ్డి, బాలసైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు వెంగల్ రావు, కీత కృష్ణమోహన్, ముజిబ్,దావీదు, ఇస్మాయిల్, సముల లింగారెడ్డి, సిహెచ్ వెంకటేశ్వర్లు,పాయల శ్రీను, బ్రహ్మారెడ్డి, సైదులు కామిశెట్టి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, శ్రీను, సీనియర్ నాయకులు మల్లెపల్లి నరసింహారావు, వెంకటేశ్వర్లు, పరశురాం, చీకురు నారాయణ, జడ అంజి, పారేపల్లి నరసింహారావు, వెంకన్న, చంటి, చంద్ర గిరి, కొరివి వీరయ్య, రాము, నాగ శేషరాజు, గండు సైదులు, దొంతగాని భాస్కర్, గొట్టే గోపాలు, అలవాల నరేష్ పులిచింతల చంటి, నాగరాజు, లక్ష్మీనర్సు, దశరథ, బాల సైదా దగడ గోపి, రవీందర్, కస్తాల రామకృష్ణ, లోకేష్, బ్రహ్మారెడ్డి, జనిగ వినయ్, రాగి రాజశేఖర్ జక్కుల వెంకటేశు,తురక నరసింహారావు, వినాయక రావు, పల్లె సంతోష్ రెడ్డి విద్యాసాగర్, మహిళలురత్నశ్రీ, నాగమణి, మంగమ్మ, షేక్ రహీమ, నాగమణి,పద్మ, త్రివేణి,భవాని, లక్ష్మి,మరియు పట్టణ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల సభ్యులు మండలపట్టణ ముఖ్య నాయకులుకార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు.

నేరేడుచర్ల, జూలై 24 (నిజం చెపుతాం న్యూస్)::బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎ ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వంహిచారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డుపల్లి సుందరయ్య 6 వార్డు మాజీ కౌన్సిలర్ తాళ్ళూరి సాయి, పార్టీ నాయకులు మార్కండేయ్య, అనంతు శ్రీను, పిచ్చిరెడ్డి



నవీన్, సుదర్శన్, రవిందర్, హుస్సేన్, సైదిరెడ్డి, రవిందర్, శ్రీను, వెంకన, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

**- వాసవి కన్యకా పరమేశ్వరి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, జులై 24(నిజం చెపుతాం న్యూస్):అమావాస్య సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో మహా అన్నదానం కార్యక్రమం.దాతల సహకారాలతో జరిగినది దాదాపు 600 మంది పేదప్రజలకు అన్నదానం చేయడం జరిగినది అన్న దానికి సహకరించిన దాతల అందరికి కూడా పేరు పేరున కమిటి వారు వారికి ప్రత్యేక ధాన్యవాదములు తెలపటం జరిగినది . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు . కొత్త లక్ష్మణ్. కందిబండ శ్రీనివాస్. వుటుకురి నటరాజ్ . ఉప్పుల పుల్లయ్య. గుండాసత్యనారయణ. జులరి అశోక్.జగిని సురేశ్. వెంపటి జనకిరామయ్య . తాళ్ళురి శ్రీను. చెరుకు రాము. గుంటూరు మదు. రవి కట్టుమురి మధు. రాచకొండ విజయ్



రాచకొండ రవి . ఓరుగంటి గణెశ్. ఉటుకూరి చిన్న సైయిదయ్య. పోతుగంటి సత్యం. గరిణెవాసు. మునుగోటి సతిష్ .జగిని శ్రీనివాస్. వెంపటి శ్రీరాం. గజవెల్లి నర్సింహ్మారావు. పాలు వాయి గోపాలకృష్ణ.విరమల్ల శ్రీను. కందిబండ సైయిదయ్య. పొలా అరవిందు. పాల్గొన్నారు

# జన్నారంలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

జన్నారం,జులై 24,(నిజం చెపుతాం న్యూస్) బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు జన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.పది సంవత్సరాల కాలంలో మంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని,దేశ విదేశాలలో తనదైన ముద్ర వేసుకుని ఐటీ మంత్రిగా పేరు పొందారని వారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులవ జనార్ధన్,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్,మాజీ మండల అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్,మాజీ ఎంపీపీ సత్యం,పార్టీ సీనియర్ నాయకులు ఫజల్



ఖాన్,బాలసాని శ్రీనివాస్ గౌడ్,వొల్లాల నర్సాగౌడ్,నర్సింహులు,రాములు నాయక్,ఎల్లయ్య,శ్రీధర్ రావు,సాయి,రాకేష్, ప్రశాంత్,శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హరి హర వీరమల్లు సినిమా విడుదల సంబరాలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు.

నేరేడుచర్ల, జూలై 24 (నిజం చెపుతాం న్యూస్ ): పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లు సినిమా విడుదలైన సందర్భంగా గురువారం పట్టణంలోని వెంకట్రామ్ థియోటర్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్కట్ చేసి, సినిమా పోస్టర్కు పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు కాల్చి సందడి చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ హరి హర వీరమల్లు చిత్రంలో భారతీయ సంస్కృతికి సంబంధించిన అనేక సన్నీవేశాలు ఉ



న్నాయని అన్నారు. కార్యక్రమంలో వాసు, శ్రీను, చారి, చరణ్, రాకేష్, మహేష్, అంజి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

తలమడుగు జూలై 24 (నిజం చెపుతాం ప్రతినిధి) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం లింగి గ్రామం లోని సాయి వృద్ధాశ్రమం లో జరిపారు వృద్దులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు రాష్ట్ర ఐటీ రంగాన్ని అగ్రగామిగా నిలిపి ఎన్నో అంతర్జాతీయ ప్రముఖ కంపెనీ లను హైదరాబాద్ తెచ్చిన ఘనత కేటీఆర్ ది అన్నారు అనంతరం వచ్చే శనివారం రోజున ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆధ్వర్యంలో ఇచ్చోడ మండల కేంద్రం లోని రాయల్ గార్డెన్ లో నిర్వహించే మహా జాబ్ మేళా కరపత్రాలను విడుదల చేశారు నిరుద్యోగులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి మండల కన్వీనర్ తోట వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మోట్టే కిరణ్ కుమార్ కేదారీశ్వర్ రెడ్డి అభిరామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



గంగాధర్ రవికాంత్ యాదవ్ సునీత రెడ్డి ప్రేమేందర్ జనార్ధన్ అశోక్ నారాయణ రాం కిషన్ చందుఅల్లూరి సతీష్ రెడ్డి బొజ్జ ప్రవీణ్ ప్రకాష్ రెడ్డి తోట ప్రమోద్ నారాయణ తోట చందు నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు

# ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?

పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తిని చూసి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నారాయణమూర్తి 'యూనివర్సిటీ' అనే సినిమా తీశాడు. అందులో ప్రశ్నాపత్రాల లీకేజి గురించి లక్షలాది మంది విద్యార్థులు ఎలా ప్రభావితం అవుతారు, ఒక సందేశాత్మక కోణంలో ఆ చిత్రాన్ని తీశారు. ఆ సినిమా ప్రివ్యూ చూశాను. నాకే ప్రభుత్వ సహాయం అక్కర్లేదని నారాయణమూర్తి అంటున్నాడు. అలాంటి నారాయణమూర్తిని చూసి సిగ్గుతెచ్చుకోవాలి. కోట్ల రూపాయలతో సినిమాలు తీసేవాళ్లకు మీరు రాయితీలు ఇస్తారా? ఏపీ ముఖ్యమంత్రి కానీ, తెలంగాణ

# టీబీ రహిత సమాజం కోసం కృషి చేద్దాం





**- నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి డాక్టర్ వంశీకృష్ణ**
**- టీబీ జిల్లా అధికారి డాక్టర్ సుమలత**

నియోజకవర్గ ప్రతినిధి జులై 24 ( నిజం చెపుతాం ) : టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా బేల మండల కేంద్రం లోని కేజీవీబీ స్కూల్స్ లో టీబీ జిల్లా అధికారి డాక్టర్ సుమలత మరియు నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి డాక్టర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు ముందుగా విద్యార్థుల తో టీబీ ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేశారు అనంతరం విద్యార్థుల కు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు అనుమానిత కేసు లకు ఎక్స్ రే తియ్యడం జరిగింది అని తెలిపారు ఈ సందర్బంగా నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం వర్ష కాలములో వచ్చే వ్యాధులు డెంగ్యూ చికెన్‌గున్యా మలేరియా మరియు అతిసారము వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య విద్య గురించి విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది అని క్షయవ్యాధి బారిన పడ్డవారు భయపడవద్దు అని సరైన సమయం లో చికిత్స తీసుకుంటే క్షయవ్యాధి పూర్తిగా నయం అవుతూంది అని అలాగే అన్ని ప్రభుత్వ హాస్పిటల్ లో పరీక్ష మరియు చికిత్స మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది టీబీ రహిత సమాజం కోసం అందరు పాటు పడాలని తెలిపారు టీబీ జిల్లా అధికారి డాక్టర్ సుమలత మాట్లాడుతూ టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు వ్యాధి లక్షణాలు ఉన్న వారు భయపడకుండా చికిత్స తీసుకోవాలని ఆకలి మందగించడం బరువు తగ్గడం చెమటలు పట్టడం గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు టిబి వ్యాధికి సంబంధించి ఉంటాయని అటువంటి వారు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అని తెలిపారు పీహెచ్ సీ డాక్టర్ రవీందర్ హెల్త్ సూపర్‌వైజర్ కళావతి అనిల్ కుమార్ జాదవ్ లలిత బాసిత్ అహ్మద్ సుజాత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ అడ్డుకునే పార్టీలను రాజకీయ సమాధి చేయండి



హుజూర్ నగర్ జులై 24 నిజం చెపుతాం న్యూస్ బీసీ జాతికి ధనుంజయ నాయుడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న పార్టీలను రాజకీయ సమాధి చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు గురువారం నాడు ఆయన హుజూర్ నగర్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో 42% బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని ఇట్టి విషయాన్ని బీసీ లందరూ గమనంలో ఉంచుకొని రాబోయే రోజుల్లో జరగనున్న అన్ని ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధం కావాలని, అలాగే బిఆర్ఎస్ పార్టీ కూడా బీసీల పట్ల దొంగ నాటకాలు ఆడుతున్నారని అధికారంలో ఉన్నంతసేపు బీసీలకు చేయాల్సిన ద్రోహం చేసి ఇప్పుడు బీసీల పట్ల అవాజ్యమైన ప్రేమ కురిపిస్తున్నారని ఇదంతా బీసీలు గమనిస్తూనే ఉన్నారని అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల పాటు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ జ్యోతిరావు పూలే జయంతి మరియు వర్ధంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి కనీసం పూలమాల కూడా వేయలేదని అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయలేకపోయారని, బి సి ఎమ్మెల్యేలకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వని దుర్మార్గమైన దొర కేసీఆర్ అని అలాంటి వారు ఇప్పుడు బీసీల పట్ల వల్లమాలిన ప్రేమ కురిపించటం వెనక ఆంతర్యం ఏమిటో అందరికీ తెలుసునని ఆయన అన్నారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు కొరకు ఆర్డినెన్స్ జారీ చేసిందని రాష్ట్ర గవర్నర్ తక్షణమే ఆర్డినెన్స్ కు ఆమోదం తెలపాలని అందుకు రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు ఐక్యంగా నిలబడి రిజర్వేషన్ సాధించుకోవాలని ఆయన కోరారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, జక్కుల రమణ పాల్గొన్నారుయండి

# విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించిన ఎల్‌డీఎం




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 24 (నిజం చెపుతాం)నిర్మల్ గ్రామీణ మండలంలోని సిద్ధులకుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమాన్ని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) రామ్ గోపాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థపై ప్రాథమిక సమాచారాన్ని అందించారు. ముఖ్యంగా సేవింగ్స్ ఖాతా, పాస్‌బుక్ ఫీచర్లు, ఐఎఫ్ఎస్సి కోడ్, ఎం ఐ సి ఆర్ కోడ్, బ్రాంచ్ కోడ్, సిఐఎఫ్ ( కస్టమర్ ఐడెంటిఫికేషన్ ఫైల్) వంటి అంశాలను వివరించారు. పాస్‌బుక్‌లో కనిపించే ఖాతాదారుడి పేరు, ఖాతా సంఖ్య, ఈమెయిల్ ఐడీ, బ్రాంచ్ కోడ్, ఐఎఫ్ఎస్సి నెంబర్, ఫిర్యాదుల కోసం సంప్రదించవలసిన నెంబర్లు, ప్రధాన కార్యాలయ చిరునామా మొదలైన విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పాస్‌బుక్‌పై కనిపించే బార్‌కోడ్ గురించి, కరెన్సీ నోట్లపై ఉన్న భద్రతా లక్షణాలు, వాటి ప్రయోజనాల గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ భద్రతపై వీడియోలు ప్రదర్శించి, నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లావాదేవీల్లో పాటించవలసిన జాగ్రత్తల గురించి సూచనలు అందించారు. డబ్బును ఎలా వినియోగించాలి? అవసరాలు, కోరికల మధ్య తేడా ఏమిటి? అనే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆర్థిక విషయాలపై ఆసక్తిని కలిగించడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే జ్ఞానాన్ని అందించిందని ఎల్‌డీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



మాడ్గుల జులై 24 (నిజం చెపు తాం):మాడ్గుల మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు,కలకొండ తాజా మాజీ ఎంపీటీసీ ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొని టపాకాయలు పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలు గ్రామాల నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ తనకున్న శక్తి సామర్థ్యాలతో గతంలో ఎన్నడు లేని విధంగా హైదరాబాదు నగరానికి అనేక కంపెనీలు తెచ్చి యువతకు ఉపాధి కల్పించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్రానికి తండ్రిని మించిన తనయుడుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ జన్మ దిన వేడుకలలో ప్యాక్స్ చైర్మన్ సూదిని పట్టాభి తిరుమలరెడ్డి, డైరెక్టర్లు కళ్ళు రాజవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబల్ల జంగయ్య గౌడ్,రెడ్డి కృష్ణారెడ్డి, బట్టు ధర్మారెడ్డి, గౌని లాలయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి పగడాల రవితేజ, జరుపుల జైపాల్‌హానాయక్, పాలకూర్ల రాజు గౌడ్, నిరంజన్, సురమల్ల సుభాష్, సురమల్ల చెన్నయ్య, కోరుకోరు తిరుపతి, వెంకటయ్య గౌడ్, బోరింగ్ శ్రీను, కుమార్, పాండుగౌడ్, గొర్రె పవన్ కుమార్ రెడ్డి, వెంకటయ్య( చంటి), బ్రహ్మం గౌడ్, శీను, వాసు నాయక్ తోపాటు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులపై సోషల్ ఆడిట్ !!



జన్నారం,జులై 24,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన ఉపాధిహామీ పనులకు సంబంధించిన రికార్డులను ఆడిట్ సిబ్బంది స్వాధీనం చేసుకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆగస్టు నాలుగో తేదీ వరకు ఈజీఎస్ పనులపై ఆడిట్ నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు ఈజీఎస్ రికార్డులను ఆడిట్ సిబ్బందికి అందజేస్తున్నారు. ఉపాధిహామీ పనులపై ఆడిట్ ను నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని ఆడిట్ సిబ్బంది తెలిపారు.

# మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు, సేవాకార్యక్రమాలు ..






శేరిలింగంపల్లి, జులై 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - గురువారం బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా పాపిరెడ్డి కాలనీలో గవర్నమెంట్ స్కూల్ లో కేక్ కటింగ్ చేసి అనంతరం విద్యార్థుల కు నోటుబుక్ లు పంపిణీ చేశారు. అనంతరం లింగంపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కేటీఆర్ జన్మదిన సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మరథం పడతారని కాంగ్రెస్ కి ఒక్క సీటు కూడా దక్కకుండా చూసుకుంటామని రామన్న చేసిన మంచి పనులు మా తెలంగాణ ప్రజలు గుర్తుకు పెట్టుకుని తెలంగాణలో ఎక్కడ చూసిన ప్రతి గల్లీలో ప్రియతమ నాయకులు కె.టి.ఆర్ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా జరుగుతున్నాయి. దీని అంతటి కారణం మన వర్క్ ఇంపార్టెంట్ రామన్న చేసిన మంచి పనులని మీడియా ముందు మళ్ళీ ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకుంటూ నిండు నూరేళ్లు ప్రజలతో మమేకమై సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాము. ఇందులో ఒక బాధాకరమైన విషయం ఏంటంటే ఓర్వలేని అల్లరి మూకలు ఎక్కడ చూసినా టిఆర్ఎస్ బ్యానర్లు చింపి వేయడం చాలా బాధాకరమైనది తెలియజేస్తున్నాను. జిహెచ్ఎంసి అధికారులు కొందరు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల ఒత్తిడి మీద ఇట్లా బ్యానర్లు చింత వేయడం ఎంతవరకు న్యాయమని నేను ప్రశ్నిస్తున్నాను. ఎన్ని ఆటంకాలు తెచ్చిన ఎన్ని అడ్డంకులు తెచ్చిన ఈ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆపలేరు. మరొకసారి మన రాబోయే కాలంలో కాబోయే సీఎం కల్వకుంట్ల తారక రామారావు కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,వెంకట్ రెడ్డి, స్వామీనాతన, స్వామి, వెంకటేష్ యాదవ్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, మున్నా, నవీన్ గౌడ్,సురేష్, మహేష్, శ్రీశైలం, ప్రవీణ్, అనిత, దివ్య, రమాదేవి, స్వరూప నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



తలమడుగు జులై 24( నిజం చెపుతాం ప్రతినిధి): ఉపాధ్యాయులకు సంబందించిన అన్ని సమస్య లను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల అధ్యక్షులు శంకర్ అన్నారు గురువారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తలమడుగు మండల నాయబ్ తాసిల్దార్ ప్రభాకర్ ను కలసి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సర్వీస్ సమస్యలను మరియు ఆర్థికమైన సమస్యలను పెండింగ్లో ఉన్నందున వాటన్నిటిని తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలి అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలి 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఇఓ పోస్టులను మంజూరు చేయాలని పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ పిల్లలను వెంటనే చెల్లించాలని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వెంటనే వాళ్ళ సొంత జిల్లాలకు సర్దుబాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చింది ఈఅన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె. శ్రీనివాస్ రమేష్ అనిల్ పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కేశంపేట జూలై 24 (నిజం చెపుతాం)కేశంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మూకుమ్మడిగా జన్మదిన వేడుకలో పాల్గొన్నారు, తదనంతరం ఆయన ఈ రాష్ట్రానికి చేసిన సేవలు గుర్తు చేస్తూ బాణ సంచాలు కాలుస్తూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ మండల్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ గౌడ్ , పిఎసిఎస్ చేర్మెన్ జగదీష్ గౌడ్ , మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , గోపాల్ , దశరథ్ , చింతకుంటపల్లి రమేష్ , బైకని శేఖర్ ,ఎంపీటీసీ మల్లేష్, మురళి కృష్ణ , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ కార్యకర్తకు దక్కిన ఫలితం



కేశంపేట జూలై 24 (నిజం చెపుతాం) కేశంపేట్ మండల తొమ్మిదిరేకుల గ్రామానికిచెందిన కల్వాకొల్ తిరుపతిని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది నా పై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు పార్టిబలోపేతం కోసంశక్తి వంచన లేకుండాకృషి చేస్తాననితెలిపారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ కి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి కి అందే బాబయ్య కి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిగారికి కేశంపేట మండల అధ్యక్షురాలు రాధిక కు ధన్యవాదములు తెలిపిన కల్వకోలు తిరుపతయ్య, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా పూర్తి సమయాన్ని కేటాయించి పార్టీ కోసం పని చేస్తానని తెలపడం జరిగింది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణ సాంస్కృతిక గురుతుకు ప్రతీక పలహారం బండి ఊరేగింపు ఉత్సవం..

శేరిలింగంపల్లి, జులై 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్‌లో శ్రీ కనక దుర్గా కాళీ మాతా అమ్మవారి టెంపుల్ కమిటీ ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ , వినోద్, నాగసాయి, వంశీ, ప్రవీణ్, తులసి, వినోద్ ,రాజేష్, అభిజీత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కాళీ మాతా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ చే అమ్మ వారి ఆశీస్సులను అందుకున్నారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏకాంత్ గౌడ్ ,జనరల్ సెక్రటరీ బీఎస్ఎన్ సాయి యాదవ్ లు శాలువాతో ప్రత్యేకంగా సత్కరించారు. భక్తి, శ్రద్ధ మరియు



సామూహిక తత్వంతో నిండిన ఈ శోభాయాత్రలో వారు ఉత్సాహంగా పాల్గొని, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రజలముందు ప్రతిబింబింపజేశారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 24, (నిజం చెపుతాం):– నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ రూరల్ ఇంచార్జి బాజిరెడ్డి జగన్ మోహన్, దిచ్పల్లి రామాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల సమక్షములో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా రెయిన్ కవర్స్ పంపిణీ చేసిన రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జులై 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు చోట్ల గుడిసెలలో నివసిస్తు వర్షం కారణంగా ఇబ్బంది పడుతున్న పేదలకు తనవంతు సహాయంగా రెయిన్ కవర్స్ పంపిణీ చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్.



# కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు నివాళులు అర్పిస్తూ...

**- జూలై 26 న రక్తదాన శిబిరం**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 24(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం మనూర్ మండల పరిధలోని రాయిపల్లి గ్రామంలో మొదటిసారిగా యూత్ ఫర్ సేవ రాయిపల్లి యువత తరుపున కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని 26 జూలై న ఉదయం 9:30 నుండి రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నాము. హృదయ సంబంధిత సమస్యల నివారణకు,కొత్త రక్తం ఏర్పడి వ్యాధినిరోధక శక్తి పెరగడానికి, ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి అత్యవసర చికిత్సల కొరకు మన రక్తం ఉపయోగపడి మరొకరికి ప్రాణదానం అయ్యే అవకాశం ఉంది.రక్తదానం వల్ల బలహీనం అవుతారు, రోగాలు వస్తాయి అనే అపోహలు తొలగించాలని మా ఈ ప్రయత్నం...స్థలం: రైతు వేదిక రాయిపల్లి, మనూర్ మండలం, సంగారెడ్డి జిల్లా.ఉదయం 9:30




గంటల నుంచి 12:30 వరకు.కావున యువకులు, పద్దలు, రక్తదాతలు అందరూ కూడా ఈ అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొవాలని నిర్వాహకులు జాకీర్ , అమీర్, ఇర్ఫాన్, అసద్, రెహ్మాన్, సాబేర్, జహంగీర్, అలీం, హాశం అలీ, జహీర్, కోరారు..

# భవన నిర్మాణ కార్మికుల జీవితాన్ని మార్చే పునాది రాయి - బి.ఓ.సి. చట్టం 1996 కరపత్రం ఆవిష్కరణ

సోమాజిగూడ, జూలై 24(నిజం చెప్తాం): భవన నిర్మాణ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం రూపుదిద్దుకున్న భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల (%దీూజఔ%) చట్టం 1996 పై మేధోపూరితంగా రూపొందించిన కరపత్రాన్ని కార్మిక రాష్ట్ర నాయకులైన ద్యాగటి హరీశ్, బత్తుల రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం రోజు కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారు సచివాలయం లో ఆవిష్కరణ చేశారు. ఈ కరపత్రం ద్వారా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు చట్ట పరంగా లభించే హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కార్మికుల నమోదుపై సమాచారం, అలాగే కార్మికుల సాధికారత కోసం చేపట్టాల్సిన చర్యలపై స్పష్టత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కార్మికులకు సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తిరుకురావాలని సూచించారు. ప్రభుత్వం కు కార్మికులకు సంఘ నాయకులే వారదులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో




సామాజిక కార్యకర్త కలికోట సత్యనారాయణ, కార్మిక నాయకులు ఇప్పలపల్లి మహేష్, బత్తుల సంపత్, ముల్కల అరవింద్, విలాసాగరం పృథ్వీ, బూట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కాలభైరవ ఆలయంలో ఘనంగా ఆషాడ అమావాస్య పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 25( నిజం చెబుతాం) ఉప్పల్ బాగయత్తులో స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప%శ్రీ% దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం లో గురువారం ఆషాడ మాస అమావాస్య పూజలు ఘనంగా జరిగాయి స్వామి వారికి ఉదయం 7.గం పంచామృత అభిషేకం, మహా హారతి అన్నదానం ఘనంగా పూజలు నిర్వహిం నిర్వహించారు భక్తులు కూష్మా%శీ%డ దీపారాధన, కాకర, నారికేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం తీసుకున్నారు, ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 2000 భక్తజనాలు పాల్గొని కాలభైరవుని ఆశీర్వాదాలు తీసుకున్నారని ఆలయ కమిటీ కొంచెం ఇది శివయ్య కమ్మ లక్ష్మణ్, శామీర్పేట్ వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ రమాకాంత్ రెడ్డి బొమ్మల సుధాకర్ ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమావాస్య పూజల్ని నిర్వహించిన భక్తజనానికి ధన్యవాదాలు తెలియజేశారు



# మరుగుదొడ్ల సౌకర్యం లేక రోడ్డెక్కిన విద్యార్థులు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 24 ( నిజం చెపుతాం)మూత్రశాలలు,మరుగుదొడ్ల, నీటి సౌకర్యం లేకుండా విద్యార్థులు హాస్టల్ లో ఉండి ఎట్లా చదువుకుంటారు (పిడిఎస్ యు) మండల అధ్యక్షుడు బి.మహేష్ అన్నారు. నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం " కేజీబీవీ బాలికల వసతిగృహము లో విద్యార్థులకు సరైన సౌకర్యం లేక రోడ్డుపై బేటాయించిన విద్యార్థులు, విద్యార్థులకు మద్దతు తెలిపిన (పి.డి.ఎస్.యు నాయకులు.ఈ సందర్భంగా (పి.డి.ఎస్.యు మండల అధ్యక్షుడు బి.మహేష్ మాట్లాడుతూ ధన్వాడ మండలంలో ఉన్న కేజీబీవీబాలికల వసతిగృహము లో వారం రోజులుగా విద్యార్థులకు వాటర్ సౌకర్యం నిలిచిపోవడంతో వారం రోజులుగా విద్యార్థులు స్నానాలు కూడా చేయలేని పరిస్థితి.మూత్రశాలలు, మరుగుదొడ్లు, డ్యామేజ్ కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురైన పరిస్థితి ఉన్నది. రెండు మూడు రోజులుగా రిపేర్ చేయిస్తున్నమంటూ కాలమేలదీస్తున్నరే తప్ప సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహించిన విద్యార్థులు,(పిడిఎస్ యు) నాయకులు కిష్టాపూర్



రోడ్డుపై 30 నిమిషాలకు పైగా రాస్తారోకో నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ గోవిందరాజులు, జిసిడిఓ నర్మదా , పోలీసులు రాస్తారోకో సంఘటన స్థలానికి చేరుకొని ఎట్టి పరిస్థితుల్లో ఈరోజు సాయంత్రం కల్లా మీ సమస్య పరిష్కరిస్తామని విద్యార్థులకు విద్యార్థి సంఘ నాయకులకు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్.యు) నాయకులు రమేష్ ,గణేష్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిలుక నగర్ చౌరస్తాలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ జులై 25 (నిజం చెపుతాం) చిలుక నగర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాని



పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మదుసుధన్ రెడ్డి ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**- ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 25 (నిజం చెపుతాం)సీనియర్ కాంగ్రెస్ నాయకులు–హెచ్ బి కాలనీ డివిజన్అధ్యక్షులు పొలిపాక అంజయ్య జన్మదినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా అంజయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంజయ్య పార్టీ పటిష్టతకు నిర్విరామంగా కృషి చేశారాని, తన జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం విద్య పై తనకు ఉన్న మక్కువను ప్రతిబింభిస్తుందని పేర్కొన్నారు. రేవంతన్న సర్కార్ విద్యావ్యస్థలో విప్లవాత్మక మార్పులు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




బాగా చదువుకొని, ఉన్నత విద్యను అభ్యసించి బాధ్యత గల పౌరులుగా తమ పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, నవీన్ ,జెమినీ, వేణు, యాదగిరి, రాజు, ఉదయ్ కిరణ్, మల్లేష్, సుజాత, నవీన్, కిషోర్,నిక్కీ, రజిత, జ్యోతి, సురేషగౌడ్, హర్ష రెడ్డి, సుబ్బు, యాకుబ్, సమయ్య, కిషోర్ ,కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విదేశి విద్యానిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 24 ( నిజం చెపుతాం) నారాయణ పేట జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ–విద్యార్థులు అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం ద్వారా విదేశాలలో చదువుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జంఉమాపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ స్థాయిలో మెడిసిన్, ఇంజినీరింగ్ , ఫార్మసీ, నర్సింగ్, సైన్స్, మరియు హుమానిటీస్ తదితర కోర్సులు పూర్తి చేసిన వారు పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో సంబంధిత కోర్సులను విదేశాలలో చదువగోరే ఎస్సివిద్యార్థినీ–విద్యార్థులునేరుగా ఈ– పాస్ పోర్టల్ నందు ఏవో విఎన్ స్కీం లో ఆగస్టు 31వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారుల యొక్క కుటుంబఆదాయం రూ. ఐదులక్షలకుమించకుండా ఉండాలని, దరఖాస్తుదారుల వయస్సు(35)సం.లోపుఉండాలని, కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, డిగ్రీలో 60% మార్కులు కలిగిఉండాలని, గుర్తింపు పొందిన విదేశీ విద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని పేర్కొన్నారు. గ్రే (%+=జు%) జి మెట్(%+హీూ%), టోఫెల్ (%యాఖీజుూ%), ఐ ఈఎల్ ఎస్(%×జుూ%) నందు 60% మార్కులు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని ఆయనతెలిపారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలు,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 25 (నిజం చెబుతా%శీ%)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఉప్పల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పెల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ వీటి కమాన్ దగ్గర ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు కేటీఆర్ పుట్టినరోజును అంగరంగ వైభవంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు, మహిళా నాయకురాలు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది పిల్లి నాగరాజు మాట్లాడుతూ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారని కార్యకర్తలకు అండగా ఉంటున్నారని అన్నారు,

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ..

**- బిఆర్ఎస్ సీనియర్ నేత గుర్ల తిరుమలేష్..**

శేరిలింగంపల్లి, జులై 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుర్ల తిరుమలేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తిరుమలేష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబ సభ్యులే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకుంటారని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్నదే మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచన అని ప్రతి ఒక్కరికి సహాయం చేయాలని గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమానికి కేటీఆర్ శ్రీకారం చుట్టారని ఎందరో కుటుంబాలకు కేటీఆర్ సహకారం అందించారని కేటీఆర్ అభిమానిగా ఉద్యమకారుడుగా సంవత్సరాల నుండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేటీఆర్ బాధ్యతలు చేపడతారని తెలంగాణ రాష్ట్రం బి ఆర్ ఎస్ పార్టీతోనే సుభిక్షంగా ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలు ఇచ్చి



అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారని హైడ్రో పేరుతో లక్షల కోట్లు దోచుకుని నిరుపేదల సొంతింటి కలను వారి ఆశలను వారి జీవితాలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అర్థమైందని. రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి రోజులు వస్తాయని కేటీఆర్ కి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని తిరుమలేస్ అన్నారు, కార్యక్రమంలో పట్లోళ్ల నరసింహారెడ్డి, రాపోలు రాజశేఖర్, మార్తా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్లో విషాదం.. విద్యార్థిని ఆత్మహత్య.

శేరిలింగంపల్లి, జులై 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ లోని జనప్రియ అపార్ట్మెంట్లో జరిగిన ఒక విషాద ఘటనలో గురువారం 10వ తరగతి చదువుతున్న 15 ఏళ్ల విద్యార్థిని హన్సిక భవనం ఐదవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. మియాపూర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని హన్సిక అపార్ట్మెంట్ భవనంపై నుంచి దూకిన తర్వాత త్రివ రక్తస్రావతో అట్రా స్థలంలోనే మృతి చెందింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదు.



# గిరిజనుడి దారుణ హత్య

చర్ల జూలై 24 (నిజం చెపుతాం) మండల పరిధిలోని సుబ్బంపేట పంచాయతీ ,రాజయ్య నగర్ లో గురువారం తెల్లవారుజామున మడకం భద్రయ్య (40) దారుణ హత్య కు గురి అయ్యాడు . భద్రయ్య ఆయన నివాసంలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేశారు. ఆ సమయంలో భార్య లక్ష్మి అడ్డుకోవడంతో ఆమెపై దాడికి పాల్పడ్డారు లక్ష్మి కేకలు వేయడంతో దుండగులు పరారయ్యారు. రక్తపు మడుగులో ఉన్న భద్రయ్యను కుటుంబ సభ్యులు చర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భద్రయ్యకు వైద్యాధికారి సాయి వర్ధన్ ప్రధమ చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు వైద్య చికిత్సలు నిర్వహిస్తుండగా ఆయన మృతి



చెందాడు. చర్ల సీఐ రాజువర్మ దుమ్మగూడెం సీఐ బి అశోక్ . దర్యాప్తు కేసు నమోదు చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదినవేడుకలు

భద్రాచలం జులై 24(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. భద్రాచలం నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఐటీ మంత్రిగా కేటీఆర్, పనిచేసిన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు అన్ని పట్టణ కేంద్రాల్లో పారిశ్రామిక రంగాన్ని భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపినటువంటి ఘనత కేటీఆర్,ది వారు భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పయనంలో ముందుకు తీసుకువెళ్లాలని భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా చెయ్యాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచల మండల కన్వీనర్



అకోజు సునీల్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, భద్రాచల మండలం నాయకులు,కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, బి ఆర్ టి యు నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**- మెయిన్ సెంటర్ లో బాణాసంచా కాల్చి , స్వీట్స్ పంపిణి చేసిన : బి అర్ ఎస్ నాయకులు**
**- కల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు , పండ్లు పంపిణీ చేసిన : నాయకులు**

కల్లూరు జులై 24(నిజం) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్) జన్మదిన వేడుకలు మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకత్వం లో కల్లూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు లోని మెయిన్ సెంటర్లో ఏర్పాటు చేసిన వేదిక వద్ద, బి అర్ ఎస్ మండల సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ , డా,, లక్కినేని రఘు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం నాయకులు కట్టా అజయ్ కుమార్ , డా,, లక్కినేని రఘు లు మాట్లాడుతూ పిన్న వయసులోనే ప్రపంచ స్థాయి లో గుర్తింపు పొంది, అన్ని పాలన శాఖల పట్ల తండ్రి కి తగ్గ తనయుడిగా గుర్తింపు పొందిన నాయకుడు కేటీఆర్ రని అన్నారు. ముఖ్యంగా ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి అన్ని జిల్లా కేంద్రాలకు సైతం ఐ టి రంగాన్ని విస్తరింపజేసి , వేలాది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప దర్శనిక నాయకుడు కేటీఆర్ రని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు రోగులకు పాలు,



పండ్లు పంపిణీ చేసి, మెయిన్ సెంటర్ లో బాణసంచా కాల్చి ఘనంగ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాటంనేని వెంకటేశ్వరావు, పెదకంటి రామకృష్ణ, పెద్దబోయిన మల్లేశ్వరరావు, మేకల కృష్ణ, పోట్రు కిరణ్, కొరకొప్పు ప్రసాద్, షేక్ కమ్లి, చిలంశెట్టి కిరణ్ కుమార్, అజ్మీర జమలయ్య, ఉప్పు సుబ్బారావు , రావి సూర్యనారాయణ, బానోత్ కృష్ణ, ఏనుగుల అంజి, కుక్క అంజన్ రావు, తడికమళ్ల సామేలు, దార్ల నరసింహారావు, చారుగుండ్ల సందీప్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు

# ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఏ ఎల్ ఎల్ యు) నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్ష కార్యదర్శులుగా బండారు అరుణ్ చందు , పాయం రవి వర్మ..**
**- 12 మందితో నూతన వర్గం ఎన్నిక.**

భద్రాచలం జులై 24(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాచలం 12 మందితో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగినట్లు ఐలు జాతీయ కౌన్సిల్ సభ్యులు జల సూత్రం శివరామ ప్రసాద్, ప్రకటించారు. ఈ సమావేశం టీ చైతన్య, అధ్యక్షతన హరిత టూరిజం హొటల్ నందు నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జే శివరాం ప్రసాద్, రాష్ట్ర నాయకులు మరియు జిల్లా అధ్యక్షుడు ఎంవి ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు పి కిషన్ రావు, మరియు సీనియర్ న్యాయవాది నందూరి శ్రీనివాసరావు, మాట్లాడుతూ.ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భారత దేశంలోనే అతిపెద్ద సంఘమని 28 రాష్ట్రాల్లో ప్రస్తుతం న్యాయవాదుల సమస్యలపై సేవలందిస్తున్న అతిపెద్ద సంఘమని ఎప్పటికప్పుడు న్యాయవాదుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ, స్థానిక న్యాయవాదుల సమస్యలు, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు వారి సమస్యలను పరిష్కరిస్తూ ఎల్లవేళల




న్యాయవాదులకు అండగా నిలిచిన ఏకైక సంఘం ఐలు అని సంఘమని అన్నారు. ఐలు సంఘం అనేది ఏ వర్గానికో ఒక కులానికి ఒక ప్రాంతానికి చెందింది కాదని న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే ఏర్పాటు చేసిన సంఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పుష్పలత, యం,సంధ్యారాణి, ఎ అంజిలి కుమారి, కృష్ణవేణి, విద్యాధరి, భజన సతీష్ కుమార్, సింగారం మల్లేష్, ఉప్పు గౌతమ్ కుమార్, కొత్త మల్లేశ్వర రావు, ఎస్ మహేష్, బివి కార్తీక్, అరవింద్, సండ్ర భుపేందర్, కోరాడ శ్రీనివాస రావు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

# సియమ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బోనకల్ జూలై 24,నిజం చెపుతా%శీ% తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిపార్సు మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజల కు ముఖ్యమంత్రి సహాయ నిధులు ద్వారా మంజూరు చేసిన ఏడు చెక్కులను రావినూతల గ్రామ కమిటీ అందించారు ,అర్హులైన లబ్ధిదారులు ధరావత్ లాలు 30.000 ,అజ్మీర నిర్మల 20.000.భూక్య శంకర్ 35000,చేగోలు సైదులు 58,000.వీరప్పనేని వీరభద్రమ్మ 60,000 ,ఉప్పు సంగయ్య 55000 ,ముల్లంగి వీర వెంకటలక్ష్మి 60000 వారికి అందించారు ఈ కార్యక్రమంలో రావినూతల కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు తాళ్లూరు రవి మధిర మార్కెట్ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శ భూక్యా బద్రు నాయక్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ జానీ సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్ కొమ్మినేని నాగేశం మండల ఎస్టి సెల్ అధ్యక్షులు బానోతు శ్రీను మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు



షేక్ బుజ్జి మాజీ ఉప అధ్యక్షులు బంధం సైదు లు ఎస్సీ సెల్ తాలూరి శ్రీను సీనియర్ నాయకులు షేక్ జానీ అవునూరి సత్యనారాయణ షేక్ సైదా మండల యువజన ఉపాధ్యక్షుడు తాళ్లూరు గంగరాజు గణపారపు వెంకటేశ్వర్లు శ్రీ పార్టీ నాగరాజు షేక్ నన్నేసా బానోత్ గోపి అజ్మీర భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తూటికుంట్ల గ్రామంలో విసిపిసి సమావేశం నిర్వహణ

బోనకల్,జూలై 24,నిజం చెపుతా%శీ% బోనకల్ మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశం ను విసిపిసి కమిటీ కన్వీనర్ గా ఉన్న అంగన్వాడీ టీచర్ రాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పంచాయతీ సెక్రటరీ బి సురేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామ స్థాయిలో తమ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని అదేవిధంగా గ్రామంలో పిల్లలు ఉన్న పేదరిక కుటుంబాలను గుర్తించి వారికి సామాజిక భద్రత సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని, పిల్లలకు సంబంధించిన హక్కులకు భంగం కలగకుండా చూస్తామని ఆ విధంగా తూటికుంట్ల గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంలో తీర్చిదిద్దటం లో అన్ని శాఖల సహకారం తీసుకుంటామని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ ఏ రామ్ చందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న వారందరూ పిల్లలేనని ఆ పిల్లలకు అనుకోని అవాంతరాలు, ఇబ్బందులు జరిగినా తమ యొక్క పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కు కాల్ చేయాలని అన్నారు. గ్రామం లోని హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు యం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలందరూ బడిలోనే ఉండాలని పిల్లలు ఎవరూ కూడా పనిలో ఉండకూడదు అని అన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అని ఈ బాధ్యతల ప్రకారం పనిచేస్తున్న క్రై బృందాన్ని అభినందించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పి రమాదేవి మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో ఉన్నటువంటి గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ లను ప్రతి నెల




క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందని తెలిపారు. క్రై సంస్థ తరఫున పాల్గొన్న కరుణ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేశా మని, ఈ కమిటీలకు విధిగా ప్రతినెల కమిటీ సభ్యులందరికీ మీటింగ్ ను నిర్వహించి ఆ మీటింగ్ లో పిల్లల యొక్క సమస్యలను గుర్తించి ఆ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తున్నామని తెలిపారు. పిల్లలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఇబ్బందులు గుర్తించినట్లయితే ఎవరైనా సరే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కాల్ చేసి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రమణ, రేణుక, హెల్త్ సూపర్వైజర్ ఎం దానయ్య, ఏఎన్ఎం కె మేరీ, ఆశా కార్యకర్తలు మమత, కృష్ణవేణి, తిరుపతమ్మ, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల పరిరక్షణకు పోరాటంలోకి రావాలి.

భద్రాచలం జులై 24 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రతి ఆరు నెలలకు ఒక మారు డిఏ మంజూరు, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నూతన వేతన స్కేల్స్ అమలు, ఉద్యోగ విరమణ అయిన ఉద్యోగికి పాత పెన్షన్ అమలు, వెంట వెంటనే ఆర్థిక లాభముల చెల్లింపులు లాంటి హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, ఇట్టి హక్కులను పరిరక్షించుకోవడానికి మిగతా ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు యూఎస్పిసి నిర్వహించే పోరాటాలలో కలిసి రావాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం రామాచారి లు కోరారు. యూఎస్పిసి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా తాహసిల్దార్ భద్రాచలం,కి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించిన అనంతరం హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.పోరాటాలు లేకుండా ఏ సమస్య పరిష్కారం కాదని, రాయితీలు సౌకర్యాలు ఏ ప్రభుత్వం ఆయాచితంగా ఇవ్వలేదనే వాస్తవాన్ని గుర్తించాలని అన్నారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న పాలకులు కూడా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపడం లేదని, ప్రభుత్వ పాఠశాలలను



ఆకర్షించే విధంగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి పరచడం లేదని, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలకు ఊతం ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే.శ్రీనివాసరావు మండల కార్యదర్శులు కేఎం కరుణకుమార్, కె.సైదులు బి.శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి...

### - ఎంపీడీవో కార్యాలయం ముందు.. బి.ఆర్.ఎస్ ధర్నా



చర్ల జులై 24 (నిజం చెపుతాం) అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అనర్హులను తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ నేతృత్వంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ఎంపీడీవో ఈ దయ్యకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో లోపాలు ఉన్నాయని అవినీతి జరిగిందని సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగా పత్రిక ప్రకటన కూడా ఇచ్చారన్నారు మంజూరైన 881 లో అనర్హులను గుర్తించి వారి పేర్లు తొలగించాలని డిమాండ్ చేశారు ఇళ్లను అర్హులైన పేద వారికి మంజూరు చేయాలని రీ సర్వే చేయాలని కోరారు. ఇందిరమ్మ కమిటీ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇళ్లు ఉన్న వారికి పక్క గృహాలు ఉన్న వారికి ఒకే కుటుంబానికి 3 ఇళ్లు. గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా వచ్చిన వారికి కూడా మంజూరు చేశారు ఆరోపించారు అర్హులైన బీద వారికి గడ్డి గుడిసెలు ఉన్నవారికి అన్యాయం చేశారని మండిపడ్డారు ఇందిరమ్మ ఇండ్లు పాదదర్శకంగా జరగలేదని వారి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మంజూరు చేసారని పార్టీలకు అతీతంగా బీద వారికి న్యాయం చేయాలన్నదే మా పార్టీ అభిప్రాయం మన్నారు ఎమ్మెల్యే సూచించిన వారి పేర్లు మాత్రమే మంజూరు లిస్ట్ లో ఉన్నాయని తెలిపారు ఇకనైనా అర్హులను గుర్తించాలని వారికి రెండవ విడతలో న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సొయం రాజారావు మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ బీసీ సెల్ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వరరావు డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్ నెర్రిబోయిన చంద్రశేఖర్ %ంఎ% సెల్ అధ్యక్షులు ఎడ్ల రామదాసు రాట్నాల శ్రీరామ్మూర్తి కొంబత్తిని రాము కట్టం కన్నారావు తడికల బుళ్ళేబాయి చందు కెప గణేష్ సిద్ది రాజు పాగా రాంప్రసాద్ సంతాపూరి సతీష్ మైపా ఈశ్వరరావు వెంకటేశ్వర్లు బట్ట కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూలై 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు మరియు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వరచారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వరద ప్రవాహ సమయంలో నదులు, కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని, వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్న చోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారుతాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడుతూ, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భంలో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రసవం సమీపించిన గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులు లేదా గర్భిణీల వసతి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

# ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

### - తెలంగాణ స్కూల్ విద్యార్థులకు అభ్యసన సామాగ్రి పంపిణీ
### - రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జులై 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పాత కొత్తగూడెం తెలంగాణ స్కూల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసి మాట్లాడారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని తల్లిదండ్రులకు విద్య నేర్పే గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాగా చదువుకుని తెలంగాణ స్కూల్ నుంచి ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి గొప్ప స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పలు అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రుక్మాంగదర్ బండారి, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, తోగరు రాజశేఖర్, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, మొయినుద్దీన్, రాసపల్లి శ్రీను, సిద్దు, అశోక్, పూర్ణచందర్, వెన్నెల, మధు, హ్యాపీ, నవనీత్, షణ్ముఖ, అమన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 24 (నిజం చెపుతాం) మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను మణుగూరు తెలంగాణ భవన్లో వేడుకలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగాజిల్లా పార్టీ రేగా కాంతారావు ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలకు ప్రోత్సాహంగా అక్కచెల్లెళ్ల నృత్యాలు, పాటల పోటీలు కేక్ కటింగ్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందరూ కలిసి చిరునవ్వులు పంచుకుంటూ, కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ వేడుకలకు మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు పోశం నరసింహారావు ఆవుల నరసయ్య ముత్యం బాబు యాదగిరి గౌడ్ గువ్వా రాంబాబు కడప అప్పారావు సెంట్రింగ్ ప్రసాద్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, సోదరీమణులు, సోషల్ మీడియా మిత్రులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేశారు.

# పెట్టుబడిదారుల కొమ్ము కాస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### - మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపు



తిరుమలాయపాలెం జులై 24 నిజం చెప్పుతం న్యూస్,, ప్రపంచంలో సంపన్నులైన ఆదాని, అంబానీలకు ఊడిగం చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశ ప్రజలు పోరాటం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్(ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. పిండిప్రోలు గ్రామంలో అనూష ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ గ్రామ కార్యదర్శి పులిగుజ్జు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన. ముఖ్య వక్తగా పాల్గొన పోటు రంగారావు మాట్లాడుతూపాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలని ఇజ్రాయిల్ కు వంతపడుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పిరికిపందల వ్యవహరిస్తున్నారని అన్నారు. దేశంలో ప్రశ్నించిన వారి అర్బన్ నక్సలైట్లని తప్పుడు కేసులు పెట్టి జైల్లో ఉంచటం. ఆపరేషన్ కగారు పేరుతోటి మావోయిస్టులను ఎన్కౌంటర్లు చేయటం దుర్మార్గం చర్యని ఇప్పటికైనా శాంతి చేర్చలు జరిపి ఎన్కౌంటర్ లాపాలని రంగారావు అన్నారు. దేశంలో బిజెపి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ప్రజలకు మెరుగాన సదుపాయాలు కల్పిస్తానని మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలు మర్చిపోయిందని తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ లతో పాటు 420 హామీలను అమలు చేయాలని రంగారావు అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు. రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య. పాలేరు డివిజన్ కార్యదర్శి బందేల వెంకయ్య. రాయల రవికుమార్. కమ్మ కోమటి నాగేశ్వరరావు. రేపాకల శివలింగం. తిమ్మిడి హనుమంతరావు. మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. పి ఓ డబ్ల్యు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన. అరుణోదయ రాష్ట్ర నాయకులు ఆరంపల వెంకన్న. తదితరులు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



తిరుమలాయపాలెం జూలై 24 నిజం చెప్పుతాం న్యూస్,, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాలేరు నియోజకవర్గ తిరుమలాయపాలెం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ భాషబోయిన వీరన్న గారు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కేక్ కట్ చేసి, కేటీఆర్ గారి దీర్ఘాయుష్మడై ప్రజల సేవలో చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భాషబోయిన వీరన్న మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ ఐటి రంగానికి బ్రాండ్ అంబాసిడర్. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన యువతకి మార్గదర్శకుడు. ఉన్నత పదవిని వదిలి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన రాజకీయ దురంధరుడు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. రామాయణంలో రాముడు చేసిన పరిపాలనలాగే, తెలంగాణలో రామరాజ్యం కోసం కేటీఆర్ నిస్వార్థంగా కృషి చేస్తున్నారు" అని ప్రశంసించారు.. ఈ వేడుకల్లో అనేక మంది ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా పాల్గొన్నవారు:మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు గారు, చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్, మేకలతండా మాజీ సర్పంచ్ బోడ హైమావతి, బీరోల మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగన్న, జక్కుల వీరన్న, వేల్పుల సైదులు, ఎస్.కె పాషా, గంట కృష్ణ, బిఖ్య,బద్రు, కొలిచలం శ్రీను, సత్యనారాయణ,మోహన్,కొప్పుల ఉపేందర్ రెడ్డి, సంకీర్తన రెడ్డి, బాలకృష్ణ గౌడ్, కొప్పుల శ్రీనివాస్, రమేష్ , పులకాని చంటి,తనై ప్రకాష్, లపంగి రాములు, దారావత్ పంతులు, భాను రమేష్ , అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసినఅదనపు కలెక్టర్ డి వేణుగోపాల్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హరిహర వీరమల్లు విజయోత్సవ వేడుకలు







హుజూర్ నగర్,జూలై24,(నిజం చెపుతాం) పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు గురువారం రిలీజ్ అయిన సందర్భంగా దియేటర్ లలో అభిమానులు సంబరాలు నిర్వహించారు. వంగవీటి మోహన్ రంగా యూత్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనివాసా దియేటర్ వద్ద అభిమానుల సమక్షంలో బారీ కేక్ కట్ విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింల పాలనలో సనాతనధర్మం పరిరక్షణ కోసం వీరమల్లు అనే యోధుడు పాత్రలో ఎపి డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ హీరో పవన్ కళ్యాణ్ నటించిన సినిమా హరిహర వీరమల్లు బారీ విజయం సాధిస్తుందని, పవన్ కళ్యాణ్ అభిమానులకు పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన్ రంగా యూత్ సభ్యులు, జనసేన పార్టీ 26 వార్డ్ ఇంచార్జి తోట ఆకాష్ తెప్పని రాకేష్, శివప్రసాద్, తోట మహేష్, వంశీ అభిమానులు పాల్గొన్నారు

# వరద ముంపు బాధితులకు అన్నపూర్ణ సేవ







**- ధరణి మిత్ర బృందం సేవలు ప్రశంసనీయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జూలై 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో వర్షాల కారణంగా ఏర్పడిన వరద ముంపు పరిస్థితుల నడుమ మానవతా దృక్కోణంతో ముందుకు వచ్చిన బెంగళూరు బేకరీ ధరణి వారు మేమున్నామంటూ ముందుకు కదిలిన ధరణి మిత్ర బృందం పూజ్యమైన సేవను చేపట్టారు. వరద ముంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వినాయక నగర్, సుందరయ్య నగర్, కేసీఆర్ నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రజలకు ఆహార సరఫరా చేస్తూ 300 మందికి అన్నపొట్లాలు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ధరణి మహేష్, రెడీమేడ్ దుర్గా, సతీష్, శ్రీను, చిరంజీవి, షమీ, అలాగే నిజం న్యూస్ రిపోర్టర్ సత్యనారాయణ, సాదిక్ పాషా, శంకర్ హరికృష్ణ తదితరులు చురుకుగా పాల్గొన్నారు. వారి మానవతా భావన, సమాజ పట్ల ఉన్న నిబద్ధత ప్రశంసనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు అందరూ కలిసికట్టుగా స్పందించారని, దీనికి తోటి మిత్రుల సహకారమే ప్రధాన ఆధారమని నిర్వాహకులు తెలిపారు.

# పదేళ్లు అధికారంలో ఉండి, జెడ్పీ చైర్మన్ గా ఉండి ప్రజలకు పావలా పని చేసింది లేదు..

**- భట్టి పైన అనవసరపు విమర్శలు చేస్తే సూర్యుడి పైన ఉమ్మి వేసినట్టే**
**- భట్టి అంటే బీఆర్ఎస్ నాయకులకు భయం. కమల్ రాజుది మేకపోతు గాంభీర్యం.**
**- అధికారం పోయింది, మరో పదేళ్లు అధికారం రాదనే ఫ్రస్టేషన్ లో బీఆర్ఎస్ నాయకులు.**
**- కాంగ్రెస్ రాష్ట్ర యువనేత బీపీ నాయక్**




బోనకల్ జూలై 24,నిజం చెపుతా%శీ%:బోనకల్ నుండి ఇద్దరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకువాడనికి సిద్దంగా ఉన్నారని తెలిసి ఆగమేఘాలపై బోనకల్ గ్రామంలో సమావేశం పెట్టారు అంటే లింగాల కమల్ రాజు అభద్రతభావం అందరికీ అర్థం అవుతుంది.ఎవరు నంబర్ 1 స్థానంలో ఉన్నారు, ఎవరు ఉండాలి అనే విషయాన్ని అనేకసార్లు ప్రజలు తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి చోటే లేదని అన్నారు.భట్టి విక్రమార్క గారి పైన అనేకసార్లు పోటీ చేసినా అసలు గుర్తింపు రావడము లేదని, భట్టి గారి పేరు, ప్రస్తావన లేకపోతే పార్టీ లో కానీ రాజకీయంగా భవిష్యత్ ఉండదని తెలిసి పలు మార్లు రాజకీయ దురుద్దేశంతోనే ఆయన పైన సత్యదూర ఆరోపణలు చేసి పబ్బం గడుపుతున్న నాయకుడు కమల్ రాజు అని అన్నారు.ఇటీవల సర్వేలో కాంగ్రెస్ పాలనా బాగుంది, బెస్ట్ పెర్ఫార్మెన్స్ బాగా పనిచేస్తున్న నాయకుల్లో భట్టి గారు నంబర్ 1 స్థానంలో ఉన్నారని తెలిసి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లోకి క్యూ కడుతున్నారని. కమల్ రాజు బుజ్జగించినా, బ్రతిమిలాడినా ఆగడంలేదనే తీవ్ర ఒత్తిడిలో కమల్ రాజు మాట్లాడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ సర్కార్ వచ్చిన 48 గంటల నుండి హామీల అమలు చెప్పటిందని., ఇచ్చిన మాట నెరవేర్చడం కాంగ్రెస్ %ణచీూ% లోనే ఉందని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, తెలంగాణ రైజింగ్ నినాదంతో మనం అభివృద్ధి పథంలో ఉన్నాం. ఇది చూసి కమల్ రాజు, బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందని అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అనేక బిల్లులు పెండింగ్ లో ఉంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భారం ఉన్నప్పటికీ వాటిని పరిష్కరిస్తోందని చెప్పారు.ఖమ్మం జిల్లాలో అనేక దశబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్ట్ పార్టీ, తెలుగు దేశం పార్టీలు హవా చూపించయని. కాంగ్రెస్ పార్టీ , కమ్యూనిస్ట్ పార్టీలు బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజల కోసం పోరాటాలు చేస్తుంటే. బీజేపీ కి మద్దతుగా నిలిచింది బీఆర్ఎస్ పార్టీ. కెసిఆర్ గారు అనేక సార్లు సీపీఎం పార్టీ నీ నమ్మించి మోసం చేశారని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్ట్ ఓట్లతో గెలిచి టిష్యూ పేపర్ మాదిరిగా వాడుకొని వదిలేసింది బీఆర్ఎస్ కదా అని ప్రశ్నించారు.బట్ట తలకి బోడుగుండుకు ముడేయడం కమల్ రాజుకే బాగా తెలుసని అన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి, జెడ్పీ చైర్మన్ గా ఉండి ప్రజలకు పావలా పని చేసిన దాఖలాలు లేవని, కెసిఆర్, కేటీఆర్ దగ్గర పేరు రావాలంటే ప్రజల పక్షాన పోరాటం చేయాలని. కేంద్ర తప్పుడు విధానాల పైన ధర్నాలు చేయాలని, రాష్ట్ర ప్రయోజనాల పైన ఉద్యమించాలి తప్ప భట్టి గారి పై అర్థంలేని పసలేని విమర్శలు చేస్తే ఏమి రాదని అన్నారు.భట్టి పైన అనవసరపు విమర్శలు చేస్తే సూర్యుడి పైన ఉమ్మి వేసినట్టే అని అన్నారు. కమల్ రాజుది ఊపర్ శార్వాణి అందర్ పరేషానిఅని యువనేత బీపీ నాయక్ అన్నారు.

# కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను తొలగించాలి




ఎ గరిడేపల్లి జూలై 24 (నిజం చెపుతాం) గురువారం రోజు గరిడేపల్లి మండలం సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ అనుబంధం)టౌన్ జంజనం కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను ఉపసంహరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికులంతా ఏకతాటిపై నిలబడి మరో దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక శాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని1979 వలస కార్మిక చట్టాన్ని. 1996 కేంద్ర చట్టాన్ని రాష్ట్ర వెల్ఫేర్ బోర్డును మార్పులు చేయకుండా అమలు చేయాలని గత ప్రభుత్వం కార్మికులకు ఇస్తానన్న మోటార్ సైకిల్ ఇవ్వాలని కోరారు. అలాగే ఆగస్టు ఒకటో తారీకు జరగబోయే మండల మహాసభకు భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ కొత్తగూడెం లీగల్: హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గండుగులపల్లికి చెందిన వట్టి నాగేశ్వరరావు తన ఏకైక కుమార్తె వెంకటలక్ష్మి అండ్ సుధాను మంగపేట మండలం, తిమ్మంపేట కు చెందిన బత్తుల సాంబయ్య కుమారుడు శ్రీనివాస్ అండ్ శ్రీనుకు (ప్రస్తుత నివాసము సుందరయ్య నగర్ మణుగూరు )ఇచ్చి 16 సంవత్సరాల క్రితం కట్న కానుక లిచ్చి వివాహం జరిపించినారని ప్రస్తుతం వారికి ఒక కుమారుడు బత్తుల కార్తీక్ 15 సం! ఉన్నాడని తన కూతురు వివాహం జరిగిన రెండు సంవత్సరంల నుండి బత్తుల శ్రీనివాసు అతని అక్క కుక్కునూరి సావిత్రి ఇద్దరు కలిసి పెళ్ళపుడు ఇచ్చిన రెండు ఎకరాల భూమిని అమ్మి డబ్బులు తేవాలని తన కూతురు వెంకటలక్ష్మి పై గొడవ పడి తిట్టి కొట్టి చిత్రహింసలు పెట్టేవారని వారు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక చాలా సార్లు తన ఇంటికి వచ్చి చెప్పగా సర్ది చెప్పి పంపించే వాడానీ ఒకసారి వెంకట్ లక్ష్మిని కొట్టి చేయి విరగొట్టి ఇంటికి పంపించగా దమ్మపేట పోలీస్ స్టేషన్లో బత్తుల శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత , మంచిగా చూసుకుంటామని కాపురానికి తీసుకెళ్లాడు అతని ప్రవర్తన లో మార్పు రాలేదు. జూలాయగా తిరుగుతూ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని అనుమానించి ఇంటికి పంపించేవాడు .అప్పుడు తన కూతురు తన మనవడు కార్తీక్ 8 నెలలు తన ఇంటి వద్ద ఉన్నారూ. తర్వాత శ్రీనివాసు పెద్ద మనుషుల తరపున వారి పెద్ద శ్రీనివాసు పెద్ద మనుషులు తుమ్మల శేషు, ఎర్ర వసంతం, భట్టుల కుమార్ , హనుమంతరావు ల సమక్షంలో మంచిగా చూసుకుంటానని చెప్పి కాపురానికి తీసుకెళ్లాడు. కొద్దిరోజులు మంచిగానే ఉండి తన అల్లుడగు శ్రీనివాస్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తన కూతురు వెంకటలక్ష్మి అనుమానించి వేధించేవాడు. తన కూతుర్ని వదిలించుకోవాలని 2020 సెప్టెంబర్ 10 న గొడవపడి నిన్ను చంపితే గాని నేను ప్రశాంతంగా ఉండలేను అని తన మనవడు కార్తీక్ ముందే గొడవ పడినాడు. అదే తెల్లవారి 11 సెప్టెంబర్ 2020 తెల్లవారుజామున 5:30 కు తన కూతుర్ని చంపాలని ఉద్దేశ్యంతో ఇంటిలోని పొడవైన కత్తితో గొంతు పై రెండు మూడు సార్లు మెడపై కొట్టగా తన కూతురు మంచంపైనే రక్తమడుగులో చనిపోయి ఉన్నదని చుట్టుపక్కల వారు తన మనవడు కార్తీక్ ఫోన్ చేయగా మణుగూరు పోలీసు వారికి 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కునూరు సరితలపై ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏం . ఏ.షుకూర్ కేసు నమోదు చేసుకొనగా ఆర్. భాను ప్రకాష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దర్యాప్తు అనంతరం 1) బత్తుల శ్రీనివాస్ 2) కుక్కు నూరు సరితలపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 13 మంది సాక్షులను విచారించిన అనంతరం, ఇరుపక్షాల వాదం వాదనలు విని ఈరోజు బత్తుల శ్రీనివాస్ అండ్ శీను పై నే రుజువు కాగా, 498(ఏ) ప్రకారము మూడు సంవత్సరములు కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా మరియు, 302 భారత శిక్షాస్మృతి ప్రకారము జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలెనని పేర్కొన్నారు. కుక్కునూరు సరితను నిర్దోషిగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. వి.డి. లక్ష్మి నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్, లైజన్ ఆఫీసర్ ఏన్. వీరబాబు ( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి. అశోక్ లు సహకరించారు.

# పార్ధివ దేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



నాగారం జూలై 24. నిజం చెపుతాం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకుడు బట్టు నాగేష్ గురువారం మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య. నివాళులర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షులు నాతి మహేష్, ఆవులసతీష్, జంపాల రాజు, కల్లెట్లపల్లి రాములు, లాజర్, మామిడి మల్లయ్య, సట్టు వీరయ్య, తిగుళ్ల యాదగిరి, చిలుకూరి చిరంజీవి, శోభన్, వేల్పుల వెంకన్న, ఉపేందర్, సంపతి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు బిజెపి సమాయత్తం




పాలక వీడు జూలై 24 నిజం చెపుతాం న్యూస్ ఈరోజ పాలకవీడు మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల సనాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్, ఎంపిటిసి ఎన్నికల ప్రభారీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయకుమార్, జడ్పీటీసీ ప్రభారి జనిగల శ్రీను, కన్వీనర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండ్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసినారు,,, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభారీలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేస్తూ ఈ స్థానిక ఎన్నికలే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును ఉపయోగించుకుంటూ గెలుచుకుంటూ పోతేనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం అనేది సత్యం,, ప్రజల్లోకి పార్టీని పార్టీ విధానాలని బలంగా తీసుకెళ్లాలంటే ఇది సరైన సమయం అని వారు అన్నారు. ప్రజలను ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎన్నో పథకాలు దేశంలో కోట్ల మందికి లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలోని కార్యకర్తలు అందరూ సన్నద్ధంగా ఉండాలని జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కాటూరి శేషగిరి రావు, మండల ప్రధాన కార్యదర్శ లు సురోజు ఉపేంద్ర చారి, మంద లాజర్, మండల ఉపాధ్యక్షులు రమావత్ శంకర్ నాయక్, నాయకులు మాలోతు లక్ష్మ నాయక్, లంజపల్లి నాగరాజు, కొండ శ్రీను, బెజ్జం సైదులు, కాటా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపురం ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు..



బోనకల్, జూలై 24, నిజం చెపుతాం: బోనకల్ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు లక్ష్మీపురం గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు, గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేదలకు అండగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు అయ్యే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కేటీఆర్ ప్రతిపక్షంలో ఉండి పోరాటం చేస్తున్నారని అలాంటి నాయకుడు కేటీఆర్ పుట్టినరోజు జరుపుకోవటం ఎంతో సంతోషదాయకంగా ఉందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ మల్లికార్జునరావు, గ్రామ యూత్ అధ్యక్షులు ఇరుగు శివకృష్ణ, మర్రి సత్యం, ముత్తు నాగేశ్వరరావు, తుళ్లూరు శ్రీనివాసరావు, గుడ్డురి కృష్ణ, చింతకాయల చిన్న కోటయ్య, కుమ్మరబోయిన దావీదు, కాంపాటి శ్రీను, ఇరుగు దేవస్వామి, మరి చంటి, మర్రి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# మన్నే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డయాస్ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్.





తుర్కపల్లి, జూలై 24(నిజం చెపుతాం) : మన్నే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన్నే ఫౌండేషన్ చైర్మన్ మన్నే మహేష్,ఎండపల్లి రాంరెడ్డి సొంత నిధులతో డయాస్ ను నిర్మించారు.అట్టి డయాస్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలకు డయాస్ ను నిర్మించి అందించినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.విద్య, వైద్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. బడి లో చదువుకొని దేశానికి ఉపయోగపడే మేధావులుగా తయారు కావాలని అన్నారు.విద్యార్థులు మంచిగా చదువుకొని రాబోవు రోజుల్లో పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచిగా బోధించి తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలకు కావలసిన వసతులను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్యపుస్తకాలు అన్ని సదుపాయాలను కల్పిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ దేశనాయక్, ఎస్సై తక్యుద్దీన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేష్ ,బిసి సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, ఓ బి సి సెల్ కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, మాజీ ఎంపీటీసీ ఏషాబోయిన రాజయ్య, మారగోని మహేష్ కుమార్, బేతాళ సాయి, శివ, బరిగే వీరయ్య, మన్నే మధు, ప్రధానోపాధ్యాయుడు సత్యం, ఉపాధ్యాయులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**- బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో పాఠకులకు నోటు బుక్స్, పెన్నులు పంపిణీ**
**- జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్వి కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)నేడు తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు మార్గదర్శి, తెలంగాణను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దిన దార్శనికుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని గద్వాల జిల్లా కేంద్రం లోని గ్రంధాలయ పాఠకులకు ఉచితంగా బుక్స్, పెన్నులు పంపిణీ చేసారు.అనంతరం కురువ పల్లయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ..కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో శ్రీ జోగులాంబ అమ్మ వారి దివ్యాశిషులు మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు కొమ్ము రంగస్వామి, చిన్న, నరసింహ, మహేష్, మహాదేవ్, రంగస్వామి, రాజు మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవిని సన్మానించిన జిల్లా ఎస్పీ

**- తెలంగాణ ప్రాంతం గర్వించ దగ్గ రచయిత్రి శాంతాదేవి**
**- శాంతాదేవి రచనలు సినిమాలుగా,టీవీ సీరియల్స్ గా వచ్చాయి**
**- వివిధ విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు జరిగాయి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)ప్రముఖ కథ,నవల రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవి ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వనపర్తి జిల్లా కేంద్రంలోని శాంతాదేవి స్వగృహంలో ఘనంగా సన్మానించారు.ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి కథ నవల రంగంలో ప్రతిభా పురస్కారం అందుకున్న వనపర్తి చెందిన శాంతాదేవిని ని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత అరవై ఏళ్లకు పైగా కథ నవల రచయిత్రిగా ఆమె పాఠక లోకాన్ని తమ రచనలతో అలరించారని ఎస్పీ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోల్కంపల్లి శాంతాదేవి పేరు పొందిన రచయిత్రిగా వెలుగొందారని,ఆమె నవలలు సినిమాలుగా,టీవీ సీరియల్స్ గా వచ్చాయని,ఆమె రచనలపై వివిధ విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టాలను కూడా అందుకున్నారని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గుర్తు చేశారు. దాదాపు ఎనభై దాక నవలలు,వందకు పైగా కథలు రాసిన పోల్కంపల్లి శాంతాదేవి తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ రచయిత్రి అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో... విశ్రాంత డిఎస్పీ, సుబ్బరాజు . న్యాయవాదులు, శ్రీరామ్ రావ్, మన్మోహన్ రావ్, రఘువంశి రావ్, అశోక్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# శాకంబరీగా దేవిగా దర్శనమిచ్చిన మహాలక్ష్మి అమ్మవారు





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. జూలై 24..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని శాకంబరిగా అలంకరణ చేశారు.ఈ సందర్భంగా గ్రామ మహిళలు పసుపు కుంకుమ,పండ్లు స్వీట్స్, పువ్వులు మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి ఆషాఢం సారెను సమర్పించారు.ఉండి వీరభద్ర శర్మ బ్రాహ్మత్వంలో మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన,లలితా స్తోత్ర పారాయణం చేసి మంత్ర పుష్పం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,చేనేత శ్రామిక నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్, విద్యా కమిటీ ఛైర్మన్ జాన మళ్ళిబాబు,వార్డ్ సభ్యులు గొల్ల పల్లప పద్మరాజు,బట్ట శ్రీనివాసరావు,త్రిమూర్తులు, కాలేపు గంగయ్య,కాలేవు ఓం నమఃశివాయ,కాలేవు వీర వెంకట సుబ్రహ్మణ్యం, బట్టా సూర్యనారాయణ,ఆంధ్ర సాంబశివరావు,బత్తుల శ్రీను యర్రా కోటేశ్వర రావు గ్రామస్థులు,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి





**- ఉచిత న్యాయ సలహా కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్**
**- డ్రగ్స్ నిర్మూలన కొరకు కళాశాలలో ప్రహరీ క్లబ్బులు**
**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)గురువారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి మండలంలోని ఉన్న ఉద్యానవన కళాశాల, మోజెర్ల లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ. కళాశాలలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని. కమిటీ సభ్యుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో తమ పిల్లలు ర్యాగింగ్ కు పాల్పడారని అంగీకార పత్రం తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా డ్రగ్స్ నిర్మూలన కొరకు కళాశాలలో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు మరియు డ్రగ్స్ వాడటం వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా రూపొందించిన లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించారు. మరియు మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, పోష్ యాక్ట్, బాల్యవివాహాల నిర్మూలన చట్టం మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు, అకాడమిక్ ఇంచార్జ్ షహనాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్ మరియు విద్యార్థులు, పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ శివకుమార్ మృతి



రేవల్లి మండలం రిపోర్టర్ జూలై 24 (నిజం చెపుతాం) ఎనిమిది రోజులుగా జ్వరం, ఫిట్స్, బ్రెయిన్ స్ట్రోక్ చికిత్సతో మృతివనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తలారి శివకుమార్ ( పీ.సీ నెం 2203 ) గురువారం తెల్లవారుజామున మరణించారు.పాన్ గల్ మండలం రేముద్దుల గ్రామానికి చెందిన తలారి శివకుమార్ (40) భార్య కొడుకు, ఇద్దరు కుమార్తెలున్నారు. జ్వరంతో ఉన్న శివకుమార్ కి ఉన్నట్టుండి ఫిట్స్, బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్ బేగంపేటలోని కిమ్స్ ప్రైవేట్ హాస్పిటల్లో ఎనిమిది రోజులు చికిత్స పొందుతూ 24న తెల్లవారుజాము మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. సరైన చికిత్స కోసం సుమారు 8 లక్షల వరకు ఖర్చుపెట్టిన ఇంటి పెద్ద దిక్కు దక్కకపోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. అనంతరం ఇటీవల జరిగిన మహాశివరాత్రి ఉత్సవాల్లో ఓ మహిళ రెండు తులాల నాను పోగొట్టుకున్నారు. డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ శివకుమార్ కు గోల్డ్ చైన్ దొరకగా.. బాధితురాలు వివరాలు అడిగి లక్ష 64వేల విలువగల బంగారం నానుని అప్పజెప్పి నిజాయితీ చాటుకున్నారు.రేవల్లిలో మూడెండ్లుగా నిజాయితీగా పనిచేసిన కానిస్టేబుల్ శివ.


# రైతుల సమస్యల పట్ల జాయింట్ కలెక్టర్‌కి వినతి

**- కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కి రైతుల సమస్యలు పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి ఆంక్షలు లేకుండా,కాంగ్రెస్ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకారము మరియు కాంగ్రెస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు చాలామంది రైతులకు మాఫీ కాలేదు తక్షణమే మాఫీ చేయాలని అదేవిధంగా ఈ సీజన్లో చాలామంది రైతులకు రైతు భరోసా రాలేదు కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఇట్టి విషయాన్ని దృష్టి సారించి వెంటనే రానటువంటి రైతులకు రైతు భరోసా వెయ్యాలి వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందో దాన్ని వెంటనే అమలు చేయాలి అదేవిధంగా కవులు రైతులకు రైతు భరోసా చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించి,తక్షణమే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి, అదేవిధంగా సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందజేయాలని పళ్ళతోట రైతులను ఆదుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి,బిజెపి జిల్లా నాయకులు కొత్త కాపు మాధవ రెడ్డి, రామన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ గారు విష్ణువర్ధన్ రెడ్డి గారు వినోద్ గౌడ్ కోటేశ్వర్ రెడ్డి, వై కొండారెడ్డి, బిజెపి పెబ్బేర్ రూరల్ మండలాధ్యక్షుడు నాగరాజు యాదవ్ మాజీ మండల అధ్యక్షుడు కృష్ణ కొత్తకోట మాజీ టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అమర్నాథ్ జ్ఞానేశ్వర్ యాదవ్ సోషల్ మీడియా కన్వీనర్ నితిన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భూ భారతి చట్టం,భూ సమస్యల పరిష్కారానికి చర్యలు





**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి సి సి ఎల్ ఎ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో భూభారతి రెవెన్యూ దరఖాస్తుల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు హాజరయ్యారు.సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. భూభారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. హైకోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.ఈ క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు స్పందిస్తూ భూభారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి, విచారణ పూర్తయిన వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి సెక్షన్ సూపర్డెంట్ మదన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెన్షన్ అదాలత్,వర్క్ షాప్ నిర్వహణ

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ పెన్షనుదారులుకు సంబంధించిన వివిధ రకాల పెన్షన్, జి.పి.ఎఫ్, అకౌంట్ కు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కరించడానికి శుక్రవారం ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అందరూ జిల్లా కలెక్టర్లు, సంబంధిత ఆడిట్ ఆఫీసర్లు, డ్రాయింగ్ ఆఫీసర్లు, కోశాధికారులు, అకౌంట్స్ మరియు ఆడిట్ జనరల్ అధికారులు ఈ వర్క్ షాప్ లో పాల్గొని పెన్షనుదారుల పెండింగ్ సమస్యలను పరిష్కరించనున్నారు. అందువల్ల వనపర్తి జిల్లాలోని పెన్షుదారులు ఎవరైనా వారికి సంబంధించిన పెన్షన్, జీపీఎఫ్ ,అకౌంట్ కు సంబంధించిన సమస్యలు ఉన్న వారు తగిన రికార్డులు, ఆధారాలతో మహబూబ్ నగర్ లో నిర్వహించే వర్క్ షాప్ కు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా తమ కార్యాలయానికి సంబంధించి పెన్షన్ పెండింగ్ సమస్యలు ఉన్న డ్రాయింగ్ అధికారులు వర్క్ షాప్ కు విధిగా హాజరు కావాల్సి ఉంటుందని తెలియజేశారు. పెన్షనర్ల ఫిర్యాదులను పరిష్కరించడం, ప్రతిపాదనలను వెంటనే సమర్పించడంలో శాఖాపరమైన అధికారులకు మార్గనిర్దేశం చేయడం, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయడం, పెన్షన్ సంబంధిత వ్యాజ్యాలను తగ్గించడం దీని లక్ష్యమని చెప్పారు. వర్క్‌షాప్ సందర్భంగా, అర్హత కలిగిన పెన్షనర్లు/చందాదారులకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు (పి పి వో లు) పంపిణీ చేయబడతాయి.

# ఘనంగా బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

జడ్చర్ల జూలై24, (నిజం చెపుతాం) లితెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి వర్యులు, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు, పుట్టిన రోజు సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి వర్యులు డా. చర్లకోల లక్ష్మారెడ్డి సూచన మేరకు మున్సిపల్ పట్టణ పరిది పాత బజార్ గాంధీ చౌక్ దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కేటీఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి, అనంతరం 100 పడకల ఆసుపత్రిలో పలు రకాల అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న వారికి పండ్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ప్రస్తుత మున్సిపల్ వైస్ చైర్మన్ పాలాది సారిక రామ్మోహన్ కౌన్సిలర్లు నందకిషోర్ గౌడ్, సతీష్, జ్యోతి కృష్ణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల మురళి రామ్మోహన్ మరకంటి సురేందర్, లక్ష్మీ శంకర్ నాయక్, అంజి బాబు, కరాటే శ్రీను మహిళా నాయకురాలు పార్వతమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుం







# గృహజ్యోతి ఉచిత కరెంటు పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు




### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 24 (నిజం చెపుతాం)గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఇంటికి మాసానికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రజా పాలనలో గృహ జ్యోతి కోసం దరఖాస్తు చేసుకొని ఇంకా లబ్ధి పొందని వారు ఎంతమంది ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, 1.26 లక్షల మంది అప్లై చేయగా, ఇంకా 44 వేల మంది లబ్ధి పొందడం లేదని విద్యుత్ అధికారులు బదులిచ్చారు. అయితే ఆ 44 వేల మందికి పథకం ఎందుకు కవర్ కాలేదో కారణాలను పేర్కొంటూ రిపోర్టు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. వారిలో ఎంతమంది తప్పుడు యూఎస్సీఎన్ నెంబర్ కారణంగా పథకానికి8 దూరం అవుతున్నారని వివరాల్ని సమర్పించాలని ఆదేశించారు. ఒక్క అర్హుడు కూడా8 మిగలకుండా అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో శంకుస్థాపనకు నోచుకోని ఇంకా గ్రౌండ్ చేయని సబ్ స్టేషన్లు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ తెలుసుకున్నారు. గ్రౌండ్ చేయకపోవడానికి గల కారణాలను తెలుసుకుని వేగంగా గ్రౌండింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సబ్ స్టేషన్ లో నిర్మాణానికి సంబంధించి భూమి విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని, అందుకు అనుగుణంగా రెవెన్యూ అధికారులు భూమిని కేటాయించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా నిర్మాణం ప్రారంభమై ఇంకా పెండింగ్లో ఉన్న వాటిని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల ప్రభావంతో డెంగ్యూ కేసులు నమోదు

జడ్చర్ల జులై 24, (నిజం చెపుతాం) మున్సిపాలిటీలో 3 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులు జవహర్ నగర్, సంజీవయ్య కాలనీ, కృష్ణ రెడ్డి నగర్ లో నమోదు అయ్యాయి. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు దోమల బెడద అధికంగా ఉందని దోమల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ఫాగింగ్ చేయడం లేదని వెంటనే దోమల నివారణ చేపట్టి డెంగ్యూ భారీ నుంచి కాపాడాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. కాగా డెంగ్యూ కేసులు నమోదైన ఈ మూడు ప్రాంతాల్లో వైద్య బృందం ఫీవర్ సర్వే, యాంటీ లార్వల్ ఆపరేషన్స్ లో భాగంగా టెమిఫోస్ స్ప్రేయింగ్, యాంటీ మాస్కిటో ఆపరేషన్స్ లో భాగంగా పైరేత్రం స్ప్రేయింగ్ చేయడం జరిగింది. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఈ చర్యలను పరిశీలించారు. ఈ ప్రాంతాలలో ప్రజల కు డెంగ్యూ వ్యాధి నివారణ గురించి అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇండ్లలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వేడి చేసి చల్లార్చిన నీళ్లనే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డా.మను ప్రియ, సూపర్వైజర్ సలోమి, సానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్,మెడికల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి




### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రామగుండం జూలై 24,(నిజం న్యూస్)జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి,నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు,నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటి ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,హాఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు.ఈ తనీఖీలలో..జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్,నర్సింగ్ సూపర్డెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడో వార్డులో పర్యటించిన చైర్మన్

జడ్చర్ల జులై 24, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిది లోని 3 వ వార్డ్ లో శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి ఆదేశానుసారం మూడో వార్డుల్లో గల సిసి రోడ్లు డ్రైనేజీలు పరిశీలించిన జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు మరియు కౌన్సిలర్లు కుమ్మరి రాజు చైతన్య చౌహాన్ సతీష్ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత కిషన్ స్థానిక వార్డు ప్రజలు ప్రభాకర్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ఆనంద్, భాస్కర్ రెడ్డి,తుంగ రఘు, చాగంటి రఘు, కృష్ణ రావు మరియు అందు బాటు లో ఉన్న స్థానిక వార్డు ప్రజలు పాల్గొని వార్డు సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకురావడం జరిగింది. త్వరలోనే వార్డు ల్లోకి అవసరమైన డ్రైనేజీని సిసి రోడ్లు నిర్మాణల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి త్వరలోనే వాటి నిర్మాణం చేపడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ స్థానిక వార్డు ప్రజలకు తెలియజేయడం జరిగింది.





# పల్లె బాట కార్యక్రమంలో..పాల్గొన్న ఎమ్మెల్యే

రామగుండం జూలై 24, (నిజం న్యూస్) సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.అంతర్గాం మండలం తేదీ:24.07.2025 గురువారం రోజున, అంతర్గాం మండలంలోని, ఆకెనపల్లి,ఎక్లస్పూర్,పొట్యాల,విస్సంపేట, మద్దిర్యాల గ్రామంలో.. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ పల్లెబాట కార్యక్రమం చేపట్టడం జరిగినది.అనంతరం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే,ప్రముఖ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదరంగా స్వాగతం పలికిన అనంతరం,ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరుగుతూ..వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని,వారి బాగోగులను పరామర్శిస్తూ..ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఇది ప్రజా ప్రభుత్వం అని ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నాకు తెలియజేయండని, సమస్యల సాధనకు నిరంతరం శ్రమిస్తానని నన్ను గెలిపించిన మీకు రుణపడి ఉన్నానని, గ్రామంలో మౌలిక వసతుల రూపకల్పనకు శ్రీకారం చుట్టామని,దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో.. గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా.. తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, అధ్యక్షులు,ఆయా విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు,ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వన్ డే అస్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన గీతాంజలి హైస్కూల్ విద్యార్థి

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 24(నిజం న్యూస్) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్డే అస్ సైంటిస్ట్ కార్యక్రమానికి పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.హర్షవర్ధన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. మన్ కీ బాత్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రయోగశాలలో ఒకరోజు శాస్త్రవేత్తగా గడపాలని సూచించారు. ఈ క్రమంలో దేశంలోని సి ఎస్ ఐ ఆర్ కు చెందిన 37 ప్రయోగశాలల్లో జులై 21 నుంచి 25 వరకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ హైదరాబాదులోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) కు చెందిన ఎన్ జి ఆర్ ఐ పరిశోధన కేంద్రంలోని పరిశోధన వాతావరణాన్ని పరిచయం చేయడం మరియు శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ ను గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.




# మానవత్వం చాటుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ దాతలు

### - ఒంటరి వృద్దుడి అంత్యక్రియలకు 8000/- ఆర్ధిక సహాయం

ములుగు జిల్లా ప్రతినిది జూలై 24(నిజం చెపుతాం)నా అనే వారు లేని ఒక వృద్దుడి అంత్యక్రియలు జరుపటకు సహాయం అందించమని విశాఖపట్నం కు చెందిన ఎన్జీవో కిషోర్ ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ను కోరగా, బ్లడ్ డోనర్స్ దాతలు, 8000/- ఆర్ధిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సహాయం చేసిన దాతలు అందరికి ధన్యవాదములు తెలియచేసారు.




# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...





బయ్యారం:జులై.24.(నిజం చెపుతాం) బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు పాల్గొన్నారు.అనంతరం బయ్యారం,గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అనేక సంక్షేమ పథకాలను వదిలివేసి,తమ మార్కు కోసం,అమలు కాని హామీలను ప్రకటించి గద్దెను ఎక్కారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ,ఇరుప రాజేష్,మమత,సంపత్,శ్రీను, లక్ష్మణ్ నాయక్,రావురి శరత్,సింగారం శ్రీను,రాము,ప్రవీణ్, యాకయ్య, గంగావతి రవి, చెరుకుపల్లి గోపి,రాజ్ కుమార్ భానోత్,మంజు,భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఎస్బిఐ బ్యాంకులో బంగారు నగలపై లోన్ కోసం రైతులు ఇబ్బందులు






## -వ్యవసాయ పెట్టుబడుల సీజన్ లో బ్యాంకుల సేవలు అంతంత మాత్రమే.

బయ్యారం:జులై.24.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో యూనియన్ బ్యాంక్,రైతు సహకార బ్యాంక్,ఎస్బిఐ బ్యాంకులు ఉన్నాయి.మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి పలువురు జీవనాధారం సాగిస్తుంటారు. వారి అవసరాల కోసం బ్యాంకులలో బంగారు నగల పై లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతు వ్యవసాయ పెట్టుబడులు కోసం నగదు రాక పడిగాపులు కాస్తూ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఏజేన్సీ మండలం కావడంతో సాగు భూమి ఉన్నా,పట్టా పాస్ బుక్ లు రాక రైతులు ప్రయివేటు, బ్యాంకులను ఆశ్రయించి తమ అవసరాలను తీర్చుకుంటున్నారు.బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ లో ఈ మధ్య కాలంలో బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లడంతో వ్యవసాయ అవసరాల కోసం రైతులు తమ పెట్టుబడి కోసం 20 రోజుల నుండీ బ్యాంకు ఖాతాదారులు బంగారంపై లోను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.బ్యాంకు ఖాతా దారుడు:రైతు ఇంద్రారెడ్డిబయ్యారం ఎస్బిఐ బ్యాంకు నందు ఖాతా ఉన్నా,మా వ్యవసాయ పెట్టుబడి కోసం, డబ్బులు బయట దొరకడం లేదని,బంగారంపై రుణం తీసుకునేందుకు గత పది రోజుల నుండి తిరుగుతున్న రుణం పొందలేకపోతున్నా,వ్యవసాగు పెట్టుబడి భారంగా మారింది.దీనిపై బ్యాంకు క్యాషియర్ నాగరాజును వివరణ కోరగా గతంలో పనిచేసిన మేనేజర్ బదిలీపై వేరే ప్రాంతం వెళ్లారని, రోజు బ్యాంకు లావాదేవీలు నడవడానికి,తాత్కాలిక మేనేజర్ ను బయ్యారం బ్రాంచ్ కు అధికారులు పంపిస్తున్నారని, బంగారంపై లోన్ పొందాలంటే కొత్త మేనేజర్ రావాల్సిందే.నా చేతిలో ఏమి లేదన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది





తొర్రూరు జూలై24 (నిజం చెప్పుతాం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది అని, బీజేపీ విజయం కోసం కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని, కష్టపడి పని చేసి విజయం కోసం క్రృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు మండల కేంద్రము లో స్థానిక కిరాణా మర్చంట్స్ ఫంక్షన్ లో బీజేపీ తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు.ఈసందర్భంగా లేగా రాం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ లకు నేరుగా నిధులు విడుదల చేసి గ్రామాల సమగ్రాభివృద్ధికి క్రృషి చేస్తున్నారు అని,నేడు గ్రామాల్లో జరిగే ప్రతీ అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందని, నరేంద్ర మోడీ సహకారం తోనే పల్లెల్లో సీసీ రోడ్లు,వీధి లైట్లు, వైకుంఠ ధామాలు, ఇంటింటికీ మరుగుదొడ్లు, పేదలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ప్రతీ ఒక్కరికీ ఐదు కిలోల చొప్పున ఉచిత రేషన్ బియ్యం, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అందరికీ ఉచిత వైద్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసునని, ప్రజలు బీజేపీ పార్టీ పట్ల సానుకూల దృక్పథం తో ఉన్నారని,పది సంవత్సరాలు ప్రజల సొమ్మును దోచుకొని దాచుకున్న టీఆర్ఎస్ కు, అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ లకు రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని, నిత్యం గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అంటూ అభివృద్ధి మంత్రం జపిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ పార్టీ ని ఆదరించి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తంచేశారు.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్,నిమ్మల సంపత్, అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్,మండల ప్రధాన కార్యదర్శులు కొండా యాకన్న, భాస్కర్ నాయక్, జిల్లా నాయకులు బొచ్చు సురేష్,ఆర్.రాజ కుమార్,విష్ణు వర్ధన్ చారి,కాగు నవీన్, శ్రీనివాస్ నాయక్,నూకల నవీన్,గుండా సురేష్, రవితేజ, సంతోష్, శివ, శ్రీకాంత్,విశాల్,సామంత్,భషీర్, సురేష్, సోమశేఖర్, శ్రీనివాస్, నవీన్, యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం



తొర్రూరు జూలై24 (నిజం చెప్పుతాం) పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తోనే పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రాజా రామ్మోహన్ రెడ్డి కుమార్తె హనుమాండ్ల మాన్వి పుట్టినరోజు సందర్భంగా గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో జరగని అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసి డైరెక్టర్ కందడి అచ్చిరెడ్డి,కాంగ్రెస్ ,మంగళపల్లి రామచంద్రయ్య,ధరావత్ రాజేష్ నాయక్, జక్కుల రాం రెడ్డి, తాళ్లపల్లి బిక్షం గౌడ్,నల్లపు రాజు, ఎడ్ల వెంకటరెడ్డి,దొంగరి శంకర్, భాస్కర్ రెడ్డి, పంజా కల్పన, జిలకర సురేందర్, పంజాల ఉపేందర్,మహేష్ యాదవ్, చిదిరాల రవి,చిన్న కోటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి(నిజం చెపుతాం) జూలై 24: భూపాలపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ ఆదేశాల మేరకు పూర్ణయాదవ్ ఆధ్వర్యంలో 100 పడకల ఆసుపత్రిలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ తెలంగాణ ప్రజలకు ఇంకా మరింత సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.



# గిరిజనేతర రైతులకు భూ హక్కు పత్రాలు కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి.

బయ్యారం:జులై.24.(నిజం చెపుతాం)మండలంలో అభివృద్ధి పనుల్లో భాగంగా గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం పర్యటన సందర్భంగా నారాయణపురం గ్రామంలో గిరిజన,గిరిజనేతర రైతులకు భూములకు సంబంధించిన హక్కు పత్రాలు కల్పించాలని,సాగు రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయాలని 70 సంవత్సరాల నుంచి గిరిజనేతరులు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని,భూములకు హక్కు పత్రాలు కల్పించాలని, గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల,ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను తెలియజేస్తూ ఎమ్మెల్యే కువినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలోజె.గణేష్,జె.వంశి,కోటి,జవాజ



మల్లేశ్వరి, సాగర్, సురేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనంపల్లి మీకు జడ్చర్ల జనం తరపున ధన్యవాదములు...

జడ్చర్ల జూలై 24, (నిజం చెపుతాం)జడ్చర్ల నియోజకవర్గంలో మొన్న ఐఐఐటీ....నిన్న సబ్ స్టేషన్లు ఏర్పాటు.... నేడు గ్రామాలలో బ్రిడ్జిల నిర్మాణం కొరకు44.10 కోట్లు ప్రతిపాదనలు.... అభివృద్ధి పథంలో జడ్చర్ల దూసుకుపోతుంది అనడానికి ఉదాహరణలు జడ్చర్ల,బాలానగర్,రాజాపూర్, మిడ్జిల్ మండలాల్లో తొమ్మిది ప్రాంతాల్లో ఏర్పాటుకున్న కొత్త వంతెనలు..తీరనున్న ప్రజల వర్షాకాల కష్టాలు ,వాన కాలంలో ఒక ఊరు నుండి



ఇంకో ఊరు వెళ్ళాలంటే వాగు దాటి వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేది దానికి జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమస్యను గుర్తించి ,స్పందించి నియోజకవర్గం లో తొమ్మిది ప్రాంతాల్లో వంతెనలు(బ్రిడ్జి)కట్టడానికి 44.10 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ మంత్రి సీతక్కకి కోరడం మంత్రి గారు మంజూరు చేయడంపట్ల జడ్చర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది బాలకృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ జడ్చర్ల ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

# గోదావరి వరదల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

## - కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 24(నిజం చెపుతాం) గోదావరి నది ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండలం లోని దొడ్ల, కొండాయి బ్రిడ్జి వద్ద గోదావరి వరద పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గోదావరి వరద ఉధృతి పెరిగిందని, కొండాయిలో తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయిందని తెలిపారు. అక్కడి ప్రజలకు నిత్యవసర సరుకులు, వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్టు, బోటు సేవలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అదనంగా రెండు బోట్లు, ఎన్డీఆర్ఎఫ్ బృందం, నాలుగు బోట్లతో సహాయ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు నెలపాటు సరిపడే నిత్యవసర వస్తువులు సిద్ధం చేశామని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశామని వివరించారు. అగ్నిమాపక సిబ్బంది, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షాకాల ఎమర్జెన్సీ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో, పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో రవాణా జరగకుండా భారీ కేడింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని తెలిపారు. వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 ద్వారా 24 గంటలు అధికారులు షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంటారని, ముంపు ప్రాంతాల సమస్య లకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్ర మంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, తహసీల్దార్ జగదీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.వా

# భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు

## - కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు.
## - రక్తదానం చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి(నిజం చెపుతాం) జులై 24: తెలంగాణ రాష్ట్ర ఎంఎ%ఎ%యూడి, ఐటి మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఏమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ %ఎ% భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రక్తం దానం చేసి, అనంతరం కేక్ కట్ చేసి, కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గండ్ర జ్యోతి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరియు భారత రాష్ట్ర సమితి పార్టీని సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి భగవంతుడు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటూ ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. కేటిఆర్ జన్మదినం సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పాల్గొన్ని రక్త ధానం చేసిన మీ అందరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేశారు. అదే విధంగా ఈ నెల 27 తేదీన కేటీఆర్ భూపాలపల్లి నియోజక వర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంను విజయ వతం చేయాలని కోరారు.

# తొర్రూర్ మున్సిపల్ డెవలప్మెంట్ వర్క్ పై అడిషనల్ కలెక్టర్ సందర్శన...,.

**- అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో**



తొర్రూరు జూలై24 ( నిజం చెప్పుతాం)తొరూర్ మున్సిపాలిటీ డెవలప్మెంట్ వర్క్ప పై గురువారం స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో అన్నారం రోడ్డు సమతా కాలేజీ రోడ్డు ను డిపో మెయిన్ రోడ్డు సందర్శించారు అనంతరం తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్లాస్టిక్. ఎల్ఆర్ఎస్ హౌస్ టాక్స్ ట్రేడ్ లైసెన్స్ పై కమిషనర్ వక్కల శ్యాంసుందర్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రూపాయలు 15 కోట్లతో డెవలప్మెంట్ చేయాలని ప్రపోజల్ రాగా మున్సిపాలిటీ సందర్శించడం జరిగిందని అన్నారు. అలాగే 100 డేస్ యాక్షన్ ప్లాన్ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టాక్స్ కలెక్షన్ పై కమిషనర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు ప్లాస్టిక్ పై సమరం సాగించాలని ప్లాస్టిక్ బ్యాన్ కొరకు మున్సిపాలిటీలో తగు చర్యలు తీసుకునేలా కమిషనర్ కు సూచనలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ డి ఈ ఏ ఈ రంజిత్ కుమార్ ఇన్చార్జ్ మేనేజర్ కట్టస్వామి వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్ ఏర్పాటు అన్నింటికీ ఇబ్బందే

**- ముత్యాలమ్మ గుడి అంబేద్కర్ విగ్రహం అమరవీరుల స్తూపం జిల్లా కోర్టుల సముదాయం - అన్ని ఉన్న ముత్యాలమ్మ గుడి సెంటర్ లో జంక్షన్ ఏర్పాటు అన్నింటికీ ఇబ్బందే**

**- ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి సూచన**

**- ప్రాంతాన్ని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ ది రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలన అనంతరం వెల్లడి**



మహబూబాబాద్, జులై, 24,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జంక్షన్ ను నేడు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ముత్యాలమ్మ గుడి వేలాదిమంది భక్తులు పూజలను నిర్వహిస్తుంటారు నిత్యం రద్దీగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతుంటాయి అన్నారు అంబేద్కర్ విగ్రహం దగ్గర అనేక రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నిరసనలు ఆందోళనలు జరుగుతుంటాయి జిల్లా కోర్టుల సముదాయం ఈ ప్రాంతంలోనే ఉన్నందున జిల్లా నలుమూలల నుండి వివిధ కేసుల కోసం వందలాదిమంది వస్తుంటారని అడ్వకేట్స్ జడ్జి లు ఈ ప్రాంతంలోనే వెళుతుంటారని వందలాది బైక్స్ ఇక్కడే పార్కింగ్ చేస్తుంటారని అన్నారు ఈ ప్రాంతంలో చేస్తున్న జంక్షన్ పనులు వేలాదిమందికి ఇబ్బందే అన్నారు కావున ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలని మున్సిపల్ అధికారులకు సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి సూచన చేశారు ఈ సందర్భంగా నేడు సిపిఐ ప్రతినిధి బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించి సూచనలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వెలుగు శ్రావణ్ మేక వీరన్నఆబోతు అశోక్ మంద శంకర్ తండా శ్రీనాథ్ మేక వెంకటేష్ ప్రసాద్ జూలకంటి వేణు పాల్గొన్నారు.

# కేటీఆర్ పుట్టినరోజున,వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక భరోసా..



రామగుండం జూలై 24, (నిజం న్యూస్) గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా..గిఫ్ట్ ఏ స్మైల్ భాగంగా వి. హెచ్ .ర్ వ్యవస్థాపకులు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల హరీష్ రెడ్డి ఆర్థిక భరోసా సాయం చేశాడు.ఇంటి కుటుంబం పెద్ద కోల్పోయిన ఆటో డ్రైవర్లకు,ఆర్థిక సాయం చేశారు. రామగుండం నియోజకవర్గంలో..19 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు..ఒక్కొక్కరికి 10,000 రూ.ఆర్థిక భరోసా అందించారు.వి.హెచ్.అర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వానికి కనువిప్పు కలిగి,ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీ వెంటనే అమలు చేసి,ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో.. వి. హెచ్.ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, సిగిరి రాము,బొల్లం మధు,మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమాబేగం టీబీజీకేఎస్ అధికార ప్రతినిధి జావిద్ పాషా,మాజీ కార్పొరేటర్లు అయిత శివకుమార్, రమణారెడ్డి,బిఆర్ఎస్ వి. హెచ్.ఆర్ ఫౌండేషన్ నాయకులు కడమండ శ్రీహరి,కొండ సురేష్ ,పోయిల రవి కుమార్,ఆటో యూనియన్ నాయకులు,మారుపాక శ్రీనివాస్,షరీఫ్,చిగురు మల్లేష్,అంజయ్య,లక్కీ, రాజేందర్,సదానందం, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**- సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ డిమాండ్**

**- భూ పోరాట కేసులో జిల్లా కోర్టుకు హాజరైన వామపక్ష పార్టీ నేతలు**




మహబూబాబాద్, జులై, 24, టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భూ పోరాట కేసులు భాగంగా నేడు జిల్లా కోర్టుకు వాపక్ష పార్టీల నేతలు సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రేశపల్లి నవీన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నేత సామ పాపయ్య హాజరైనారు ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ప్రభుత్వమే పంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో ఉన్న ఉద్యమకారులందరిపై పెట్టిన అక్రమ కేసులు అన్ని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న,మనాలి ఠాకూర్..





రామగుండం జూలై 24, (నిజం న్యూస్) పాలకుర్తి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో..ఘనంగా నిర్వహించిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో..శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారు భక్తులతో కలిసి,బోనాలు ఎత్తి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనాలి రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ%ొ%తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మహిళల శక్తి,భక్తి,భద్రతకు ఇది ప్రతీక అని చెప్పారు.గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యతను,సంప్రదాయాల పట్ల,గౌరవాన్ని చాటుతాయన్నారు.పాలకుర్తి గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిర్వహించిన,ఈ కార్యక్రమం విజయవంతంగా సాగిందని,ఈ సందర్భంగా భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని మనాలి ఠాకూర్ తెలిపారు.కార్యక్రమం అనంతరం గ్రామ మహిళలతో,స్థానిక పెద్దలతో భేటీ కావడంతో పాటు,వారి అభివృద్ధి కోసం అవసరమైన అంశాలపై చర్చించారు.ప్రజల అభ్యున్నతే తమ కుటుంబానికి ప్రధాన లక్ష్యమని,ఎల్లప్పుడూ అందరితో కలిసి ఉండడమే తమ ధ్యేయమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో..స్థానిక నాయకులు,గౌడ సంఘం ప్రతినిధులు,మహిళా మండలి సభ్యులు,గ్రామ పెద్దలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పందలపాక ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈవో



నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 24 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను తూర్పుగోదావరి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి వాసుదేవరావు పాఠశాలను సందర్శించారు 10వ తరగతి విద్యార్థులతో బోధనా అంశాలపై చర్చించి ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు.అనంతరం విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలకు సంబంధించి ఏవిధంగా ముందుకు వెళ్లాలో విద్యార్థులకు సూచనలు సలహాలుఅందజేశారు,పాఠశాల పనితీరును ప్రధానోపాధ్యాయులు మరియు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు తెలియజేశారు.పందలపాక ఉన్నత పాఠశాల పనితీరు పట్ల వాసుదేవరావు ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ సాధారణ పర్యవేక్షణలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో పందలపాక ఉన్నత పాఠశాలను సందర్శించడం జరిగిందని ఇక్కడ పాఠశాల అన్ని రంగాలలో ముందు ఉండడం ఆనందంగా ఉందని విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాటించవలసిన వివిధ అంశాలను పరిశీలించి సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు ప్రతి ఒక్కరు బాధ్యతగా విద్యార్థుల శ్రేయస్సుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి





రామగుండం జూలై 24, (నిజం న్యూస్) కనీస వేతనం రూ.26,000 తగ్గకుండా చెల్లించాలి.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు.సింగరేణి లో దాదాపు ముప్పై వేల కు పైగా,పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆద్వర్యంలో..గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామికి,పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో.. తెలిపారు.సింగరేణిలో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిచిన తరువాత, సింగరేణి లో పని చేస్తున్న పర్మనెంట్ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని,ఇచ్చిన హామీ మేరకు సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సింగరేణి యాజమాన్యం తో పాటు,రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే,సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామిని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు కలవడం జరిగిందని,ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా..సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు,ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై నాయకులు మంత్రి తో చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26000 లకు తగ్గకుండా..నిర్ణయించి అమలు చేయాలని,కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలని,కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, స్థానిక నిరుద్యోగులకు, నిర్వాసితులకు సింగరేణి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని,సింగరేణి లో హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించినారని,ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి స్పందించి సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులకు హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.మంత్రి కి వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ,రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య అఫ్రోజ్ ఖాన్, కె డబ్ల్యు క్రిస్టోఫర్,కే ప్రభాకర్,జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఆరుగురు టీచర్లకు ఘనంగా సెండ్ ఆఫ్ కార్యక్రమము



నిజం న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి జులై 24 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఇటీవల జరిగిన టీచర్ల బదిలీలలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లపల్లి నుండి వివిధ పాఠశాలలకు బదిలీ పై వెళ్లిన ఆరుగురు టీచర్లకు సెండ్ ఆఫ్ కార్యక్రమము అంగరంగ వైభవంగా పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ పప్పు శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించగా ముఖ్య అతిథులుగా శ్రీ మల్లిడి శ్రీనివాసరెడ్డి(ఏం ఎస్ ఆర్),సబ్బెళ్ళ రామచంద్రారెడ్డి (రామలక్ష్మణులు) పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు పప్పు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన టీచర్స్ చింతా వీరభద్రరావు, రొంగల సూర్యనారాయణ, ఎం .సూర్యనారాయణ , పి రత్నారావు, కే. ఎ. వి .వి .ఎస్. ఎన్ .కృష్ణప్రసాద్, శ్రీమతి పి సుధా మాధురి ట్రాన్స్ఫర్ పై వెళ్లడం ఇబ్బందికర విషయమైనా వారందరూ కోరుకున్న ఇష్టమైన ప్లేస్ లుకి వెళ్లడం ఆనందదాయకమన్నారు. అతిథుల చేతుల మీదుగా ఘనంగా ట్రాన్స్ఫరైన టీచర్లకు, ట్రాన్స్ఫర్ పై వచ్చిన టీచర్లకు ఘనంగా సన్మానించారు.పాఠశాలపై అభిమానంతో శ్రీమతి సుధా మాధురి సుమారుగా పదివేల రూపాయల విలువైన వాటర్ కూలర్ పాఠశాలకు బహుకరించడం ఆమె మంచి మనసుకు తార్కాణమని అతిథులు కొనియాడారు. సాంస్కృతిక కార్యక్రమాలకు తర్ఫీదునిచ్చిన విజయలక్ష్మి గారిని సభికులు , అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ తమలంపూడి ఈశ్వర రెడ్డి, ఉపాధ్యాయులు డి ఎన్ వేద , ఎన్ లక్ష్మీనారాయణ, టి. రామచంద్రారెడ్డి, బండారు శ్రీనివాసరావు, కేతా సత్యనారాయణ, ఎం శరదా జ్యోతి,పి.నాగేశ్వరరావు, కే అరుణ, ఎం. వీర రాఘవులు, జి. రమాదేవి, కర్రీ లక్ష్మి నారాయణరెడ్డి, కే సత్యనారాయణ పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఇల్లపల్లి హైస్కూల్ నుండి వెళ్లడం వారికి బాధాకరంగా ఉన్నదని చెప్పారు. పాఠశాల కు బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాల కు రావడం తమ అదృష్టం గా భావిస్తున్నాము అన్నారు

# పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాటులు పరిశీలించిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి



బాపట్ల( నిజం చెపుతాం) మడ అడవుల దినోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మడ అడవుల దినోత్సవం నిర్వహణపై మొక్కలు నాటే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. సూర్యలంక తీర ప్రాంతం, నగర వనాన్ని ఆయన పరిశీలించారు. మడ అడవుల దినోత్సవానికి బాపట్ల సూర్యలంకకు ఏపీ ఉప ముఖ్యమంత్రి, పంచాయితీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. మడ అడవులు వృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా మొక్కలు నాటుతామన్నారు. సూర్యలంకలోని అటవిశాఖ కు చెందిన నగరవనం, సూర్యలంక తీర ప్రాంతంలోని అటవీ భూములను కలెక్టర్ పరిశీలించారు. మడ అడవులు పెరగడం ద్వారా ప్రకృతి విపత్తుల మంచి తీవ్రమైన నష్టం జరగకుండా అరికట్టగలమన్నారు. వాటి ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్ కుమార్, డిపిఓ ప్రభాకర్ డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలకు రక్షణ కల్పించాలి



**- కలెక్టర్ను కలిసిన ఐక్యవేదిక నాయకులు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిరం బ్యూరో( రామరాజు) జూలై 24: –వ్యభిచార కూపంలోకి దింపిన యువతికి రక్షణ కల్పించాలని బాధితురాలతో ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిని కలిశారు. ఈ సందర్భంగా పెద్దాపురం పోలీస్ ఈ విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని తక్షణం సిట్ ఏర్పాటు చేసి దానిలో ఇతర శాఖల నుండి సభ్యులను నియమించి విచారణ జరిపించాలని కలెక్టర్ను కోరారు. వ్యభిచార కేంద్ర నిర్వాహకురాలు గొల్లవెల్లి భారతీని ఎందుకు ఇప్పటి వరకు అరెస్ట్ చేయలేదని అడగగా ఆ ప్రయత్నంలోనే ఉన్నామంటూ మాట దాటవేశారన్నారు. ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి, డిబిఎఫ్ జాతీయ నాయకులు టి చెంగల్ రావు మాట్లాడుతూ పోలీసులపై మాకు నమ్మకం లేదని ఇప్పటికే వారు విషయాన్ని పక్కదారి పట్టించారని అందువల్ల చొరవ తీసుకుని సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. బాధితురాలికి నష్టపరిహారం ఇచ్చి పునరావాసం కల్పించాలని, బాధితురాలికి సహకరించిన స్నేహితురాలికి ఇద్దరికీ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. జిల్లాలో అనేక వ్యభిచార గృహాలు నడుస్తున్నాయని వాటిపై విచారణ చేసి నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కే నాగజ్యోతి, ఆంధ్ర మాల మహానాడు నాయకులు సిద్ధాంతుల కొండబాబు, జై భీమ్ రావు పార్టీ నాయకులు ఏనుగుపల్లి కృష్ణ, మాదిగ మహా సంఘర్షణ సమితి నాయకులు పిల్లి భూలోకం, దళిత గిరిజన జేఏసీ నాయకులు మోకన అన్నవరం తదితరులు పాల్గొన్నారు

# శాఖాంబరిగా అన్నపూర్ణా దేవి దర్శనం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 24: –ఆషాడ మాసం చివరి రోజు అమావాస్య కావడంతో కాకినాడ రామారావు పేటలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ దేవికి కాయగూరలు పండ్లతో శాఖాంబరి అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివాస్, ప్రధాన అర్చకులు సూరిబాబు, రాంబాబు, కామేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తుల సహాయ సహకారాలతో అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన వెంట నగర టీడీపీ నాయకులు మల్లిపూడి వీరు తదితరులు ఉన్నారు.

# ఇంటిగ్రేటెడ్ టి.బి. ముక్త్ భారత్ అభియాన్, సిఫిలిస్ పై వైద్య శిబిరం

**- హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ ముసా మొహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**- చింతనెక్కొండలో వైద్య బృందం సేవలతో కార్యక్రమం విజయవంతం**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 24(నిజం న్యూస్)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ టి.బి. ముక్త్ భారత్ అభియాన్ మరియు , సిఫిలిస్ నిర్ధారణ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు, రక్త నమూనాల సేకరణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందంగా పాల్గొన్న వారు ఎంఎల్హెచ్పీ డాక్టర్ నవ్య,ఏఎన్ఎమ్ బి. రజిత,ఆశా కార్యకర్తలు పద్మ, సునీత, రామదేవి, శారద, ధనలక్ష్మి, కౌన్సిలర్ కుమారస్వామి, ఎస్.టి.ఎల్.ఎస్ ఎ. రంజిత్, ఎన్జిఒ లింక్ వర్కర్ ఎం. ప్రసాంతి,సూపర్వైజర్ నరేష్.ఈ శిబిరాన్ని పి. హెచ్.సి పర్వతగిరి హెల్త్ ఎక్సటెన్షన్ ఆఫీసర్ ముసా మొహమ్మద్ సమీక్షించారు.గ్రామీణ ప్రజల్లో టి.బి. సిఫిలిస్ వంటి వ్యాధులపై అవగాహన పెంచడం, ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ తరహా ఆరోగ్య శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య జాగ్రత్తలు మరింతగా బలపడనున్నాయి.

# సూపర్ హిట్ టాక్తో హరిహర వీరమల్లు

**- సలాది యూత్ ఆధ్వర్యంలో పవనన్నకు పాలాభిషేకం...**

**- ఎ ఎమ్ రత్నంకు ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి :సలాది**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జులై 24 :–జనసేన పార్టీ చీఫ్, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఐదు భాషల్లో విడుదలై పాన్ ఇండియా మూవీ గా సూపర్ హిట్ టాక్ తో సక్సెస్ సాధించిన శుభ సందర్భంగా కాకినాడ రూరల్ మండలం వలస పాకల, వాకల పూడి సలాది శ్రీనివాస్ బాబు యూత్ ఆధ్వర్యంలో జనసేన సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస్ బాబు చేతుల మీదగా వాకల పూడి సూర్య ఐనాక్స్ థియేటర్ వద్ద, పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సలాది మాట్లాడుతూ ఇప్పటివరకు మా మా పవన్ అన్న సనాతన ధర్మం కోసం చేసే ధర్మం యుద్ధం పై తీసిన ఈ చిత్రం లో పవన్ అన్న వీర మల్లు పాత్రలో జీవించారాని అన్నారు. ఒక ప్రక్క రాజకీయాలు లో ప్రజా సేవ చేస్తూ మరో ప్రక్క మా అభిమానుల కోసం సినిమాల్లో నటిస్తు రీల్ హీరోలోనే కాకుండా బైట కూడా రియల్ హీరో అలుపెరగని మనిషి పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇలాంటి చక్కటి చిత్రాన్ని తరికెక్కించిన నిర్మాత ఏ ఎమ్ రత్నం తనయుడు జ్యోతి కృష్ణకి కృతజ్ఞతలు తెలుపుతూ చిత్ర నిర్మాత ఏ ఎమ్ రత్నం కు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సలాది నాగబాబు, యజ్జల శ్రీను, మాగిశెట్టి మణికంఠ, శివ, సలాది యూత్ పాల్గొన్నారు.


# శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం,మహా మాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ.





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 25 (నిజం చెపుతాం)శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లో ఆషాడ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్షపతి,రాజగోపాల చారి,శ్రీనివాస్,చోల్లేటి పురుషోత్తం చారి,బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్,పాలేర్ల గోపి,సతీష్,రాజు, శ్రీనివాస్, రాజ మల్లేష్ చారి,బజార్ జగనాథ్ గౌడ్,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,సాగర్,దాసోజు ప్రవీణ్,కృష్ణ రెడ్డి,మామిల్ల బాలరాజ్,మేకల దయసాగర్ రెడ్డి,గుండాల అనిల్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్, మహేష్, జగన్,బిక్షపతి, ప్రభుదాత్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,పాపయ్య గౌడ్, రాజు, సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,బింగి దీపు గౌడ్,యాపురం శ్రీనివాస్,మాడువు లక్ష్మణ్ సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్, వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# స్పా కేంద్రాలపై అకస్మిక దాడులు...






కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు) జులై 24:– కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్., వారి ఆదేశాలతో కాకినాడ నగరంలో సెలూన్లు, స్పా కేంద్రాలలో ఆకస్మిక దాడులు.కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ శ్రీ పాటిల్ మనీష్ దేవరాజ్, ఐపీఎస్., వారి ఆధ్వర్యంలో కాకినాడ 1–టౌన్, 2– టౌన్, 3– టౌన్, పోర్ట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని సెలూన్, స్పా కేంద్రాలపై ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు.సెలూన్, స్పా కేంద్రాలలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు చెక్ పెట్టే విధంగా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

# హరిహర వీరమల్లు చిత్రం ఘన విజయం..ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల (నిజం చెపుతాం) జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రాన్ని మొదటి రోజైన గురువారం బాపట్లలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలిసి జనసేన నాయకులు విన్నకోట సురేష్ తిలకించారు. చిత్రం విడుదల సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ చరిత్ర ఆధారంగా తెరకెక్కిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకులను అలరిస్తోందని చెప్పారు. ఈ చిత్రం అద్భుతమైన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నటనతో మరోసారి ప్రేక్షకుల హృదయాలు కొల్లగొట్టారని, ఇది కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రమని చెప్పారు ఈ కార్యక్రమంలో బాపట్ల ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి , జనసేన పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ , కారుమూరి అంజనేష్ , పసుపులేటి మహేష్ గారు విష్ణుమొలకల చంద్రమోహన్ , పడమటి ధర్మారావు గౌడ్ , నవబోతూ తేజ గారు, ఈమని మణిదీప్ , కొక్కిరాల రాజేంద్ర, నరేంద్ర, చైతన్య, కిషోర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు చిత్రం విజయోత్సవ సంబరాలు




చౌటుప్పల్,జులై24 (నిజం చెపుతాం): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన తొలి పిరియాడికల్ డ్రామా హరిహర వీరమల్లు సినిమా విడుదల అయింది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ ఆవరణంలో చిత్ర విజయోత్సవ సంబరాల్లో భాగంగా జనసేన అధ్యక్షులు పర్నె శివారెడ్డి కేకు కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. 16వ శతాబ్ద సమయంలో భారతదేశంలో మొగల్ సామ్రాజ్యం లోని అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరమల్లు పాత్రను పవన్ పోషించారు. అతి క్రూరుడైన ఔరంగజేబ్ ఢిల్లీ పీఠాన కుర్చుని భారతదేశం సంపదను కొల్లగొడుతూ హిందువులను అతి క్రూరంగా హింసించేవాడు. అటువంటి మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ,సనాతన ధర్మ పరిరక్షణ తన బాధ్యతగా తీసుకొని పోరాడిన ఓ యోధుడి గాథ పాత్రలో పవన్ కళ్యాణ్ అద్భుతంగా నాటించారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మర్ల శ్రీశైలం,రెహాన్,మహేష్, రాజు,సంజయ్,అనీల్, వంశీ,జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.